

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.
మాగుంట సుబ్బరామ రెడ్డి


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 243 • పేజీలు : 8 • ఆదివారం 26 మే 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


# ముగిసిన 6వ దశ ఎన్నికలు



- 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికలు
- మొత్తం 58 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్
- ఓటేసిన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులు
- జూన్ 1న జరిగే విడతతో ముగియనున్న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పక్రియ
- జూన్ 4న ఒకేసారి ఫలితాలు విడుదల



**న్యూఢిల్లీ, మే 25:** లోక్‌సభ ఎన్నికలకు ఆరో విడత పోలింగ్ శనివారం జరిగింది. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. దేశంలోని 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ నియోజకవర్గాల్లో శనివారం పోలింగ్ చేపట్టారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్ర 5 గంటల వరకు కొనసాగింది. కొన్ని మిగతా 7లో





# తప్పుచేస్తే శిక్ష తప్పదు

- ఓటమికి ఖర్గేను బలిపశువును చేస్తారు
- తరువాత ఇవిఎంలు ట్యాంపర్ అంటూ ఏడుస్తారు
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, విపక్షాలపై మోదీ విమర్శలు
- 'ఇండియా' కూటమి ఓటమి ఖాయం
- ప్రజల ఆత్మగౌరవాన్ని పట్టించుకోని కూటమి
- రాష్ట్రం మొత్తాన్ని చీకట్లోకి నెట్టివేశారు.
- అవినీతిపరులంతా కటకటాల వెనక్కి వెళ్లాల్సిందే..
- వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను కాజేసేందుకు 'ఇండియా' కూటమి ప్లాన్..
- లాలూప్రసాద్ యాదవ్ కుటుంబాన్ని ఉద్దేశించి విమర్శలు గుప్పించిన మోదీ

**పట్నా, మే 25:** లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి ఓటమి ఖాయమని.. దీనికి మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ బలిపశువును చేస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఓటమి అనంతరం ఆ పార్టీ 'రాచకుటుంబం' విదేశీ పర్యటనలకు వెళ్లిపోతుందని తెలిపారు. ఎన్నికలు ముగియడానికి ముందే ప్రతిపక్ష కూటమి తన ఎగ్జిట్ పోల్స్‌తో ముందుకువచ్చింది. త్వరలో వారు ఈవీఎంలపై పడి ఏడుస్తారని ఎద్దేవా చేశారు. బిహార్‌లోని కారాకాట్, పాటలీపుత్రల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచార సభల్లో మోదీ పాల్గొని, ప్రసంగించారు. 'ఇండియా' కూటమి తన దాస్యాన్ని చాటుతూ.. ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకునేందుకు వారిముందు ముజ్రా నృత్యం చేస్తోందని ఆరోపించారు. ఆర్జేడీ పాలనలో రాష్ట్రంలో అపహరణలు, మిగతా 7లో

## పిన్నెల్లి రామకృష్ణ అజ్ఞాతం!



**అమరావతి, మే 25 (ఆంధ్రపత్రిక):** వైసీపీ నేత, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంకా అజ్ఞాతంలోనే కొనసాగుతున్నారు. ఈవీఎంల ధ్వంసం కేసులో జూన్ 6 వరకు ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించినప్పటికీ ఎమ్మెల్యే పిన్నెల్లి మాత్రం ఇంకా బయటకురాలేదు. తాజాగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై రెంటచింతల పోలీస్‌స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదైంది. ముందే విషయం తెలుసుకున్న పిన్నెల్లి అజ్ఞాతంలోనే ఉండిపోయారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఓవైపు తాను మిగతా 7లో

## హైదరాబాద్‌ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా చేయాలి

- కేంద్రాన్ని కోరిన లక్ష్మీనారాయణ



**విశాఖపట్టణం, మే 25 (ఆంధ్రపత్రిక):** హైదరాబాద్‌ను మరో పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా చేయాలని సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. విభజన చట్టంలో భాగంగా పదేళ్లు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా ప్రకటించారు. ఆ పదేళ్ల మిగతా 7లో

## బెంగళూరు రేవ్ పార్టీ కేసు

నటి హేమకు బెంగళూరు పోలీసుల నోటీసులు

సోమవారం విచారణకు హాజరు కావాలని సీసీబీ ఆదేశాలు



బెంగళూరు, మే 25: బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ఈ ఘటనపై మొత్తం 8 మందికి ఒకేసారి సీసీబీ పోలీసులు నోటీసులు జారీచేయడం జరిగింది. ఇందులో టాలీవుడ్ నటి హేమ కూడా ఉన్నారు. రక్త నమూనాలలో డ్రగ్స్ తీసుకున్నారని తేలిన వారికి సీసీబీ నోటీసులు జారీచేసింది. సోమవారం ఉదయం 10 గంటలకు బెంగళూరు పోలీసుల ఎదుట హాజరు కావాలని మిగతా 7లో

## ఓటమి భయంతోనే హింసాత్మక ఘటనలు



- ఇప్పటికే వైకాపా నేతలు అజ్ఞాతంలోకి..
- తెదేపాకు మెజారిటీ వస్తోందని గ్రహించే ఏజెంట్లపై దాడి
- చంద్రబాబుపై అసత్య కథనాలు: వర్ల రామయ్య

**అమరావతి,మే 25 (ఆంధ్రపత్రిక):** పోలింగ్ సరళి చూశాక ఓడిపోతున్నట్లు వైకాపా నేతలకు అర్థమైపోయిందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. ఓటమి తప్పదనే దాడులు, హింసకు తెగించారని అన్నారు. అందుకే వెబ్‌కాస్టింగ్ బటన్ చంద్రబాబు చేతిలో మిగతా 7లో



## ప్రజల అవసరాలను బీజేపీ పట్టించుకోదు

- వీటిపై బిజెపి నేతలు ఎందుకు మాట్లాడరు
- పరిస్థితులు ఇండియా కూటమికి అనుకూలంగా ఉన్నాయి
- బిజెపి పాలనపై ప్రజలు విసిగిపోయారు..
- ధరలు.. నిరుద్యోగమే అసలు సమస్య
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక సూటిప్రశ్న 7లో

## నేడు ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్



- రాత్రి 7:30 గంటలకు ప్రారంభం 7లో

## చైనా ఆక్రమణలపై మౌనమెందుకు?

రాజ్యాంగాన్ని, దేశ ప్రజలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రమిస్తోంది

బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టింది కాంగ్రెస్సే..

భారత్ భూభాగాలను చైనా ఆక్రమిస్తుంది

హిమాచల్ ఎన్నికల ప్రచారంలో మోదీ సర్కార్‌పై విమర్శల బాణాలు ఎక్కుపెట్టిన ఖర్గే..



**సిమ్లా, మే 25 :** భారత్‌లోని భూభాగాలను చైనా ఆక్రమించడాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ఆ దేశం మన ప్రాంతాలను ఆక్రమించినా.. ప్రధాని ఇంకా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హిమాచల్ ప్రదేశ్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న ఖర్గే.. మోదీపై విమర్శలు మిగతా 7లో



## కేంద్రానికి చంద్రబాబు విజ్ఞప్తి

- కాంబోడియాలో చిక్కుకున్న తెలుగువారు
- సైబర్ నేరస్థుల ఉచ్చు నుంచి కాపాడాలి 7లో

## దారుణం

- ప్రాణాలు కోల్పోయిన 17 మంది
- ఇంకా పెరిగే అవకాశం
- ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**రాజ్‌కోట్,మే 25:** గుజరాత్లోని రాజ్‌కోట్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. స్థానిక టీఆర్పీ గేమ్ జోన్లో ఒక్కసారిగా మిగతా 7లో

## పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

- మరికొద్ది గంటల్లో తుఫాన్‌గా మారే అవకాశం
- నేడు రాత్రికి తీవ్ర తుఫానుగా బంగ్లాదేశ్, వెస్ట్ బెంగాల్ మధ్య తీరం దాటే అవకాశం
- కోస్తాలోని ప్రధాన పోర్టుల్లో ఒకటో నెంబర్ ప్రధాన హెచ్చరిక
- రెండు రోజులు ఏపీలో తేలికపాటి వర్షాలు..
- మత్స్యకారులు వేటకి వెళ్లొద్దని అధికారుల సూచనలు



**విశాఖపట్నం, మే 25 (ఆంధ్రపత్రిక):** తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రవాయుగుండం మరికొద్ది గంటల్లో తుఫాన్‌గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తుఫాన్‌గా మారితే రెమాల్ అని పేరు పెట్టనున్నారు. ఇది ఆదివారం రాత్రికి తీవ్ర తుఫానుగా బంగ్లాదేశ్, వెస్ట్ బెంగాల్ మధ్య తీరం దాటనుందని వెల్లడించింది. ఈ క్రమంలో.. కోస్తాలోని ప్రధాన పోర్టుల్లో మిగతా 7లో



## ఆప్ నేత కేజ్రీవాల్ ఘాటు సమాధానం

- మీ దేశం సంగతి మీరు చూసుకోండి
- మీ మద్దతు ఏం అక్కర్లేదంటూ హితవు
- భారత ఎన్నికలపై పాక్ ఎంపి కామెంట్లు
- ఘాటుగా స్పందించిన కేజ్రీవాల్
- కుటుంబ సభ్యులతో కలిసి ఓటేసిన అరవింద్ కేజ్రీవాల్ 7లో

## ఓట్ల లెక్కింపుకు పటిష్ఠ భద్రత

- ఇటీవలి ఘటనల నేపధ్యంలో పక్కాగా ఏర్పాట్లు
- ఈ నెల 31 నాటికి కౌంటింగ్ కేంద్రాలు సిద్ధం
- కేంద్ర బలగాలతోపాటు స్థానిక పోలీసులతో సెక్యూరిటీ పటిష్ఠం
- ఉదయం 8 గంటలకు కౌంటింగ్ పక్రియ ప్రారంభం
- మూడంచెల భద్రతను కల్పిస్తున్న ఇసి




**అమరావతి, మే 25 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 31 నాటికి కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేయనున్నట్టు జిల్లా యంత్రాంగం తెలిపింది. పోలింగ్ తర్వాత జరిగిన ఘర్షణలు, గొడవలు కారణంగా ఈసారి మరిన్ని జాగ్రత్తలు తీసుకుటోంది. లెక్కింపు పక్రియను పకడ్బందీగా చేసేందుకు మూడు మిగతా 7లో

## రేపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

- ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం
- ఒక్క సీటు కోసం బరిలో మొత్తం 52మంది
- 12 జిల్లాల పరిధిలోని 605 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్
- ఎన్నిక కోసం భారీగా ఏర్పాట్లు..
- మూతపడ్డ వైన్ షాపులు 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# అధిక జనాబాతో తీవ్ర నష్టం!

భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లు..అప్పనంగా వచ్చి చేరిన వారు, లెక్కలు సరిగా కట్టకపోవడం కలిపితే ఇంకో ఐదారు కోట్లు చేరుతుంది. ఇంతమంది జనాభాకు ఎన్ని తిండిగింజలు అవసరం అవుతాయి.. ఎన్ని రకాల పప్పుధాన్యాలు, నూనెలు ఎంత అవసరమో అన్నది ముఖ్యం. అలాగే వీరందరికీ గూడు కూడా ముఖ్యమే. కానీ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా జనాభాకు తగ్గట్లుగా ప్రణాళికలు వేయడం లేదు. అలాగే ఈ మానవులను ఉపయోగించి అద్భుతాలు సృష్టించవచ్చని కూడా ఆలోచించడం లేదు. కేవలం కొందరిని గుర్తించి వారికి వండివార్చడమెలా అన్నదే ఆలోచిస్తున్నారు. అలా వండివార్చడం వెనకా పరామర్థం ఉంది. వారంతా ఓటు వేస్తారన్న నమ్మకంతో ఇలాంటి వంటావార్పులు అంటే.. పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. అంతేగానీ మానవవనరులను ఉపయోగించి దేశానికి ఎలా పునాదులు వేయాలో అన్న ఆలోచనలు నేతల్లో కానరావడం లేదు. ఐదేళ్ల పదవీకాలం కోసం పోరాటం.. ఆ తరవాత మరో ఐదేళ్లకు ప్రణాళికలతో భారత ఎన్నికల తంతు సాగుతోంది. అందుకే మనదేశంలో చదువుకున్న వారికి ఉద్యోగాలు రావడం లేదు. చదువుకోలేని వారికి ఉపాధి దక్కడం లేదు. ఉచితాలు పొందేవారు హాయిగా ఉంటున్నారు. ఇలాంటి చర్యల కారణంగా దేశం ఏటేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి, అడుగులు ముందుకు వేయడం లేదు. చైనాతో పోలిస్తే..మానవ వనరుల వినయోగంలో భారత్ ఎప్పుడూ వెనకబడే ఉంటోంది. మానవ వనరుల వినయోగానికి సంబంధించి సరైన ప్రణాళికలు ప్రభుత్వం వద్ద లేవు. దేశంలో ఉన్న సహజ వనరులతో పాటు మనావ వనరులను జోడించాలన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి కూడా లేకుండా పోయింది. ద్రవ్యోల్బణం,ప్రపంచ వ్యాప్తంగా మాంద్యం, అంతర్జాతీయంగా భౌగోళికంగా, రాజకీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు వంటి సమస్యలున్నా భారత్ తన జనాభాను ముఖ్యంగా యువతను సరైన విధంగా వినియోగించుకుంటే అద్భుతమైన ప్రగతిని నమోదు చేయవచ్చు. అంతర్జాతీయ సంస్థలు, నిపుణులు కూడా దీనిని విశ్లేషిస్తున్నారు. అయితే ఉపయోగం మాట అలా వుంచితే జీవన పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయి. మనదేశంలో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉంటున్నది. ప్రభుత్వపరంగా ఎదురవుతున్న వివక్ష, నిర్లక్ష్యం వల్ల కూడా పెద్ద సంఖ్యలో అవిద్య, ఆకలిదప్పులకు లోనవుతున్నారు. పెరిగిపోతున్న వృద్ధ జనాభాకు అవసరమైన వైద్య చికిత్సలను అందించటం చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పలు ధనిక దేశాల్లో ఇప్పుడు ఈ సమస్య ఉన్నది. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకైతే ఈ వ్యయాన్ని భరించటం దాదాపుగా అసాధ్యం అనే చెప్పాలి. దీంతో మన దేశంలో జనాభా వృద్ధి తప్ప అభివృద్ధి కానరావడం లేదు. నేటికి ఆకలిదప్పులు, అనారోగ్యం తప్పడం లేదు. రాజకీయ వ్యవస్థ మాత్రమే బాగు పడుతోంది. తమకు అనుకూలంగా చట్టాలు చేసుకోవడం, అవసర మైతే తుంగలో తొక్కడం అన్న చందంగా మన వ్యవస్థ సాగుతోంది. భారతదేశ జనాభాలో సగం మంది 30 ఏండ్లలోపు వారే అని గణాంకాలు చెబుతున్నాయి. అంటే, దాదాపు 72 కోట్ల మందితో కూడిన యువశక్తి ఉన్న దేశం మనది. ప్రపంచంలో ఏ దేశం వద్దా ఇంతటి యువశక్తి లేదు. సరైన విద్యను అందించటం ద్వారా, ఉద్యోగ నైపుణ్యాలకు సంబంధించి నిరంతర శిక్షణ ఇవ్వటం ద్వారా యువశక్తి ప్రతిభ సామర్థ్యాలను దేశం ఉపయోగించు కోవచ్చు. అందుకు మనదగ్గర సహజవనరులకు కూడా కొదువ లేదు. భూమి,నీరు పుష్కలం గా ఉన్నాయి. వీటిని వినియోగించుకుంటే దేశం ఎంతగానో పురోగ మిస్తుంది. చైనాను అధిగమించి భూగోళం మీద అత్యధిక జనాభా రికార్డు సృష్టించామని చెప్పుకునే ముందు దానితోపాటు వచ్చే సమస్యల పైనా దృష్టిపెట్టాలి. ఆ సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలిక ప్రణాళి కలు అవసరమవుతాయి. ప్రజలకు నాణ్యతతో కూడిన జీవనాన్ని ఇవ్వటానికి అవసరమైన ధృఢమైన నిర్ణయాలు, మెరుగైన విద్య, వైద్యం, నైపుణ్యాలు, ఉద్యోగాలు అవసరమవుతాయి. వీటన్నింటిపై ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తుల స్థాయిలో సమగ్రమైన కార్యాచరణ జరుగాలి. అయితే అధిక జనాభా ఉండటం కూడా సమస్యే తప్ప మరోటి కాదు. దానితో ఉండే సమస్యలు దానికున్నాయి. జనాభాను దేశానికి పరిమితమైన అంశంగా కాక, అంతర్జాతీయంగా ప్రభావం చూపే అంశంగా గుర్తించాలి. జనాభాకు తగ్గట్టుగా ఆహారధాన్యాలు, ఆవాసాలు, గాలి,నీరు అవసరం కూడా. ముఖ్యంగా వాతావరణ మార్పులు కీలకమైనవి. భూమ్మీద జీవ వైవిధ్యానికి ఎదురవుతున్న సవాళ్లపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ప్రతికూల వాతావరణ మార్పుల వల్ల ప్రజల వలసలు రానున్న రోజుల్లో విపరీతంగా పెరిగిపోయే అవకాశం ఉన్నదని ఈ సంస్థ చెప్తున్నది. అధిక జనాభా వల్ల నివాసయోగ్యమైన ప్రాంతాలు కుదించుకు పోతున్నాయి. దీవులు, తీరప్రాంతాలు మునిగిపోతున్నాయి. మనుగడ కోసం వన్యప్రాణులకు, మనుషులకు మధ్య ఘర్షణ పెరిగే ప్రమాదం ఏర్పడుతున్నది. అడవుల నరికివేత, కొండలు, గుట్టలు కొట్టేయడం వల్ల పర్యావరణ సమతులతులత్య దెబ్బతింటోంది. మంచి నీళ్లు, గాలి తగ్గుతున్నాయి. ఇవన్నీ ఏవో కాకిలెక్కలు కావు. ప్రపంచ వ్యాప్తంగా తరచూ వెలువడుతున్న పరిశోధనల నివేదికలు, అధ్యయనాలు చేస్తున్న హెచ్చరికలు. అత్యధిక జనాభా ఉన్న దేశంగా భారత్ వీటిని విస్మరించ రాదు. కచ్చితంగా వీటిపై అధ్యయనం జరిపి, తక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఏ విషయం లోనూ జాగ్రత్తలు తీసుకోవడం లేదు. అధికా జనాభా విస్ఫోటనంలో మనం ముదున్నాం. చైనాను అధిగమించాం. దీనిని కట్టడి చేసకోవాల్సి ఉంది. జనాభా నియంత్రణ అన్నది యుద్ధప్రాతిపదికన సాగాల్సి ఉంది. ప్రస్తుతం ఆర్థిక వృద్ధి రేటు దాదాపు ఆరు శాతంగా నమోదవుతున్నది. మార్పుల కారణంగా కావచ్చు..ఆహార లభ్యత కావచ్చు..ఉన్నత జీవన ప్రమాణాలు కావచ్చు.. గత శతాబ్ద కాలంలో ఔషధ రంగంలో చోటుచేసుకుంటున్న అత్యాధునిక మార్పుల వల్ల కావచ్చు..మానవ జీవితకాలం దాదాపు రెట్టింపయ్యింది. 2019లో దేశ జనాభాలో అరవై ఏండ్లు లేదా అంతకన్నా ఎక్కువ వయసున్న వారు పది శాతమే. కానీ, 2050 నాటికి వారి సంఖ్య 19.6 శాతానికి పెరుగుతుంది. అంటే, మరో 25 ఏండ్లపాటు మన వద్ద తిరుగులేని యువశక్తి ఉన్నప్పటికీ, వృద్ధుల సంఖ్య కూడా తక్కువేమీ ఉండదు. వీరి సంఖ్య దాదాపు 30 కోట్లకు చేరుకుంటుంది. వీరందరికీ మంచి జీవనాన్ని కల్పించటం సవాల్ లాంటిదే. ఇకపోతే తాజా అంచనాల ప్రకారం ఆయుః ప్రమాణం మరింత పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని అంటున్నారు. తరచూ ఏదో ఒక చికిత్స తీసుకునే వృద్ధ జనాభాతోనే తమకు ఎక్కువ లాభం కాబట్టి, మానవ ఆయుః ప్రమాణం పెరుగుదల లో ఔషధరంగం పాత్ర కూడా లేకపోలేదన్న వాదనలున్నాయి. పెరుగుతున్న జనాభా వల్ల భూమి, అడవులు, జల వనరులు, గాలి వంటి సహజ వనరులపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది. ఇప్పటికే పర్యావరణ సమస్య తీవ్రంగా ఉంది. ఇవన్నీ ప్రభుత్వాలు తీవ్రంగా అధ్యయనం చేయాల్సిన అంశాలు. అప్పుడే మన సమస్యలను మనం పరిష్కరించుకోగలమని పాలకులు గుర్తించి నడుచుకోవాలి.

## సాహిత్య, రాజకీయ రంగాల్లో

# రాటుదేలిన 'మండలి'

**(ఆదివారం ఆయన 68వ జన్మదినోత్సవం)**



కష్టాలు, కడగండ్లతో కూడుకున్నది రాజకీయ జీవితం. సాఫీగా, సానుకూలంగా, సామరస్యంగా రాజకీయ జీవితం గడపటం చాలా కష్టం. అయినా ఆ జీవితానికే ఇష్టపడ్డారు మండలి బుద్ధప్రసాద్. బాల్యం నుంచే రాజకీయ పోకడలను ఆకళింపు చేసుకున్న ఆయన రాష్ట్ర మంత్రిగా,రాష్ట్ర అసెంబ్లీ ఉపసభాపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పటికీ రాజకీయ జీవితమే గడపాలని ఆరాటపడుతున్నారు. ఈ నెల 26వ తేదీ ఆదివారం వారి స్వస్థలమైన అవనిగడ్డలో 68వ జన్మదినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారు. ప్రముఖ సాహితీవేత్త రమణపై రచించిన "వ్యాసరమణీయం" పుస్తకం కృతిస్వీకర్తగా ప్రేక్షకుల ముందు నిలవబోతున్నారు మండలి బుద్ధప్రసాద్. బుద్ధప్రసాద్ దివిసీమలో గుర్తింపు పొందిన భావదేవరపల్లి గ్రామంలో 1956 మే 26 తేదీన జన్మించారు. వారి జననానికి, ఆంధ్రప్రదేశ్‌కి అవినాభావ సంబంధం వుందని మేధావులు అభిప్రాయపడుతుంటారు. వీరి తండ్రి మండలి వెంకట కృష్ణారావు స్వాతంత్ర్య సమరయోధులు. స్వాతంత్ర్యం సిద్ధించక ముందు నుంచి తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఉద్యమాలు సాగుతుండేవి. 1953 అక్టోబరు 1 నాటికి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 1956 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా మార్పు చెందింది. బుద్ధప్రసాద్ జననానికి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు మధ్య ఆరు నెలలు సమయం మాత్రమే. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు, బుద్ధప్రసాద్ జన్మించిన కొన్ని నెలలకే ఆంధ్రప్రదేశ్ ఏర్పడటం, తెలుగు రాష్ట్రం కావాలని వెంకట కృష్ణారావు ఉద్యమాలలో పాల్గొనటం జరిగేది. ఇటు కుమారుడు జన్మించిన కొద్ది నెలలకే తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటం దివిసీమ వాసులను ఆనందంలో ముంచిందట. 1957లో వెంకట కృష్ణారావు మచిలీపట్నం నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా, ఎం.పి.గా ఎన్నికయ్యారు. తండ్రి వెంకట కృష్ణారావు కాంగ్రెసు పార్టీలో గుర్తింపు పొందిన నాయకుడు. వారి అడుగుజాడల్లోనే బుద్ధప్రసాద్ నడిచారు. 1977లోనే బుద్ధప్రసాద్ కృష్ణజిల్లా యువజన కాంగ్రెసు ఎగ్జిక్యూటివ్ మెంబరుగా నియమితులయ్యారు. అప్పటికి వారి వయస్సు 21 ఏళ్ళు మాత్రమే. అంచెలంచెలుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ జనరల్ సెక్రటరీగా, ఎ.ఐ.సి.సి. జనరల్ సెక్రటరీగా గురుతర బాధ్యతలు నిర్వర్తించారు. 1972లో అవనిగడ్డ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయటానికి కాంగ్రెసు అభ్యర్థిగా వెంకట కృష్ణారావు నామినేషన్ దాఖలు చేశారు. వారితో పోటీ పడటానికి ఎవ్వరూ ముందుకు రాకపోవటంతో వెంకట కృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అప్పటికీ, ఇప్పటికీ కూడా కృష్ణాజిల్లా నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన శాసనసభ్యుడిగా మండలి వెంకట కృష్ణారావు చరిత్రలో నిలిచారు. 1978లో కాంగ్రెసు అభ్యర్థిగా, 1983లో కాంగ్రెసు (ఐ) అభ్యర్థిగా వెంకట కృష్ణారావు హ్యాట్రిక్ విజయాలు సాధించారు. 1973 నాటి జలగం వెంగళరావు మంత్రివర్గంలో రాష్ట్ర విద్యాశాఖమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తండ్రి బాటలో నడిచిన బుద్ధప్రసాద్ 1994లో ఎన్నికల రంగంలోకి దిగారు. 1999లో కాంగ్రెసు అభ్యర్థిగా విజయం సాధించారు. 2004లో కూడా కాంగ్రెసు అభ్యర్థిగానే రంగంలో నిలిచి మంచి మెజారిటీ సాధించారు. 2004 నాటి వైయస్. రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో పశుసంవర్ధక, డైరీ డెవలప్‌మెంట్, మత్స్య పరిశ్రమల మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఐదేళ్ళ పదవీకాలం పూర్తి చేశారు. 2014 నాటికి రాజకీయ మార్పుల కారణంగా తెలుగుదేశం పార్టీలో చేరి, అవనిగడ్డ నియోజకవర్గం నుంచే తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. నాయకులు కూడా ఊహించని విధంగా శాసనసభ ఉపసభాపతి పదవి చేపట్టారు. నిజం చెప్పాలంటే వారికి ఆ పదవి దక్కుతుందనే ఆలోచన ఏ ఒక్క నాయకుడిలోనూ లేదు. హైదరాబాదులో వుంటున్న బుద్ధప్రసాద్ అడ్రెసు తెలుసుకొని, నామినేషన్ ఫారంపై సంతకం చేయించి, సంబంధిత అధికారికి టిడిపి అధికారి సమర్పించారు. ఒకే ఒక నామినేషన్ దాఖలు కావటంతో ఏకగ్రీవంగా ఉపసభాపతిగా ఎన్నికైనట్లు సంబంధిత అధికారి ప్రకటించటం జరిగింది. తెలుగుదేశం పార్టీ తరఫున ఒకే ఒకసారి గెలిచిన బుద్ధప్రసాద్‌కి ఉపసభాపతి పదవి దక్కటం పరిశీలకులను ఆశ్చర్యపరిచింది. ఈ విషయం ఆయన మర్చిపోలేదు. నిత్యం ఏదో ఒక గ్రామం వెళ్ళటం, అక్కడి సమస్యలను ఆకళింపు చేసుకోవటం, అధికారులకు విన్నవించటం నిత్యకృత్యంగా కొనసాగేది. 2024 ఎన్నికలకు ముందే కూటమి ఏర్పాటైంది. తెలుగుదేశం పార్టీఇ జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీలు ఆ కూటమిలో భాగస్వాములయ్యాయి. సీట్ల సర్దుబాటులో అవనిగడ్డ నియోజ కవర్గం జనసేన పార్టీ వాటాలోకి వెళ్ళింది. బుద్ధప్రసాద్‌ను మరో నియోజకవర్గంకు తరలించే ప్రయత్నం తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం చేసిందనే వార్తలు వెలువడ్డాయి కూడా. అందుకు ఆయన అంగీకరించలేదు. కూటమి ఒప్పందను అతిక్రమించటం సబబు, సమంజసం కాదన్న విషయం బుద్ధప్రసాద్ విషయంలో నిజమైపోయింది. కూటమిలోని మూడు పార్టీలు కలిసి బుద్ధప్రసాద్‌ను జనసేన పార్టీలో చేర్చటానికి ఒప్పించారు. అందుకు వారు అంగీకరించటంతో అవనిగడ్డ నుంచి పోటి చేసే అవకాశం ఆయనకే దక్కింది. ఈసారి టిడిపి అభ్యర్థిగా కాకుండా, జనసేన పార్టీ అభ్యర్థిగా రంగంలో నిలిచారు మండలి బుద్ధప్రసాద్. ఆయన 68వ జన్మదినోత్సవాన్ని ఘనంగా జరిపించబోతున్నారు ఆయన అభిమానులు.

– దాసరి ఆళ్వారస్వామి

# గొప్ప సంఘ సంస్కర్త... రఘుపతి వెంకటరత్నం నాయుడు

**(మే 26న రఘుపతి వెంకటరత్నం నాయుడు వర్ధంతి)**



సమాజ శ్రేయస్సు కోసం అహర్నిసలు పాటు పడిన మహనీయులు మన దేశంలో కొద్ది మంది మాత్రమే ఉన్నారు. అలాంటి వారిలో రఘుపతి వెంకటరత్నం నాయుడు ఒకరు. ప్రజలకు ఉపయోగపడే సేవాకార్యక్రమాల సాధన కోసం తన జీవితాన్నే ఫణంగా పెట్టిన మహనీయుడాయన. విద్యావేత్తగా, సంఘసంస్కర్తగా, బ్రహ్మర్షిగా పేరు పొందిన ఆయన సమాజం కోసం తనదైన రీతిలో పరిశ్రమించారు. సంఘసంస్కరణోద్యమం గురించి, బ్రహ్మసమాజం గురించి చర్చకు వచ్చినపుడు కందుకూరి వీరేశలింగం పంతులుతో పాటు రఘుపతి వెంకటరత్నం నాయుడు కూడా స్ఫురణకు వస్తారు. రఘుపతి వెంకటరత్నం నాయుడు 1862 అక్టోబర్ 1న మచిలీపట్నంలో సుప్రసిద్ధ తెలగ నాయుళ్ళ ఇంట జన్మించారు. తండ్రి అప్పయ్య నాయుడు సుబేదారుగా పనిచేస్తూ ఉత్తర భారతాన ఉండడంతో నాయుడు విద్యాభ్యాసం చాందా (చంద్రాపూర్)నగరంలో మొదలయింది. హిందీ, ఉర్దూ, పర్షియన్ భాషలలో ప్రవేశం కలిగింది. తండ్రికి హైదరాబాదు బదిలీ కావడంతో, అక్కడి నిజాం ఉన్నత పాఠశాలలో చదువు కొనసాగింది.. తరువాత మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో పట్టభద్రుడై, తరువాత ఎం.ఏ, ఎల్.టి కూడా పూర్తిచేసారు. రావు బహద్దూర్ రఘుపతి వెంకటరత్నం నాయిడు కందుకూరి వీరేశలింగం శిష్యులు. ఆయన లాగే నాయుడు కూడా సంఘ సంస్కరణాభిలాషి. అంటరానితన నిర్మూలనకు కృషి చేసి కాకినాడలో అనాథలైన హరిజన బాలబాలికలకు ఆశ్రమం కట్టించారు. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు, కులాంతర వివాహాలకు, విధవా పునర్వివాహాలకు కృషి చేశారు. బ్రహ్మ సమాజ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ' బ్రహ్మర్షి ' బిరుదు పొందారు. ఆడపిల్లకు చదువెందుకు అనే కాలంలో.. తాను పనిచేసే కళాశాలలో 1911లో వారికి ప్రవేశం కల్పించారు. ఆయన భావనలు.. గొప్పగా ఉండేవి. సమాజాన్ని నడిపించేందుకు పరిణితి చెందిన యువత కావాలనే ఆశయానికి తగినట్టుగా తాను నడచుకునేవారు. తన విద్యార్థులను కూడా నడిపించేవారు. సృష్టికర్త ఒక్కరే.. అందరినీ నడిపించేది ఒక్కటే అనే సమానత్వ భావనతో ఆంధ్రప్రదేశ్‌ను గొప్పగా తీర్చిదిద్దాలనే తలంపుతో బ్రహ్మసమాజం బీజం వేసింది కూడా ఆయనే. ఎం.ఏ. కాగానే మద్రాసు పచ్చయప్ప కళాశాలలో ఇంగ్లీషు ఆచార్యునిగా పనిచేసారు. 1904లో కాకినాడలోని పిఠాపురం రాజా కళాశాల (పి.ఆర్.కళాశాల) ప్రిన్సిపాలుగా ప్రమాణస్వీకారం చేసి సుదీర్ఘకాలం అదే పదవిలో కొనసాగారు. అంతకుముందు ఆయన స్వస్థలం మచిలీపట్నంలో అధ్యాపకులుగా పనిచేశారు. ఇంగ్లీషు అధ్యాపకుడుగా బోధన వృత్తిలోకి వచ్చిన ఆయన.. కుల, మతాలకు అతీతంగా మానవులంతా ఒకటే అనే సమభావనకు బీజం వేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లోని పలు కళాశాలల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన వెంకటరత్నం నాయుడు చివరిలో మద్రాసు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్‌గా పదవీ విరమణ చేశారు. ఆంధ్ర విశ్వకళాపరిషత్తు బిల్లును రూపొందించి శాసనసభలో ఆమోదింపజేసారు. 1924లో బ్రిటిష్ ప్రభుత్వంచే నైట్ హుడ్ పురస్కారాన్ని పొందారు. 1927లో పరిషత్తు మొదటి స్నాతకోత్సవంలో నాయుడును గౌరవ డాక్టరేటుతో సత్కరించింది. 1884లో బి.ఏ చదువుతూ ఉండగానే నాయుడుకు పెళ్ళయింది. 1889లో భార్య మరణించిన తరువాత మళ్ళీ పెళ్ళిచేసుకోకుండా, జీవితాంతం తెల్లటి దుస్తులే ధరించారు. ఆయనను శ్వేతాంబర ఋషి అనేవారు. పేద విద్యార్థులను, అనాథలను చేరదీసి విద్యాబుద్ధులు చెప్పించేవారు. తన నెలసరి ఆదాయంలో కొద్దిభాగం ఉంచుకుని మిగతాది బీద విద్యార్థులకే వినియోగించేవారు. విజ్ఞానాభివృద్ధి కొరకు తన గురువైన డా.మిల్లర్ పేరిట మద్రాసు విశ్వవిద్యాలయంలో పదివేల రూపాయలతో ఒకనిధిని ఏర్పాటు చేసారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, చలం, పట్టాభి శీతారామయ్య, ముట్నూరి కృష్ణారావులు తమ గురువు వెంకటరత్నంనాయుడు అంటూ సగర్వంగా చెప్పుకునేవారు. అటువంటి మహనీయుడు.. 1917లో తొలిసారిగా తెలగ, నాయుడు కుల సంఘ సమావేశానికి వెళ్లటమే పెద్ద తప్పిదంగా ఆయన శిష్యులు భావించారు. కుల, మతాలకు అతీతంగా గురువు ఇలా మారటాన్ని భరించలేక క్రమంగా దూరమవుతూ వచ్చారు. కేవలం తెలగ కులసంక్షేమమే ఆయన చూసుకున్నాడనే అపవాదును ఆయనపై రుద్దినవారూ ఉన్నారు. కానీ.. ఒక విద్యావేత్తగా.. సంస్కర్తగా వెంకటరత్నంనాయుడు సేవలు నిరుపమానం. బ్రాహ్మణేతరుల కులాలకు సంబంధించిన జస్టిస్ పార్టీలో ఆయన కీలక పాత్ర పోషించారు. బ్రిటీష్ ప్రభుత్వం ఇచ్చిన దివాన బహదూర్ బిరుదు ఆయన ఖ్యాతికి అద్దంపడుతోంది. అలాంటి మహనీయుడు తన చివరి రోజుల్లో కాకినాడలోని తాను స్థాపించిన ఆశ్రమంలోనే 1939 మే 26న అర్ధరాత్రిశిష్యుల మధ్యనే కన్నుమూశారు. తన భార్య ఛాయాచిత్రాన్ని తనతోపాటు దహనం చేయమంటూ తన చివరి కోరికగా ఆయన కోరడం ఆయన వ్యక్తిత్వానికి గొప్ప నిదర్శనం. ఆ నిస్వార్థ సేవకుడు దశాబ్దాలుగా తెలుగు వారి గుండెల్లో నిలిచే ఉంటారు. ఆయన లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది.

-దాసరి దుర్గా ప్రసాద్

# అలిపిరి మెట్ల మార్గంకు అలిపిరి అనే పేరు ఎలా వచ్చిందో తెలుసా?



కొండ క్రింద ఉన్న ఈ "అలిపిరి"కి ఆ పేరు ఎలా వచ్చిందో మనలో చాలామందికి తెలియదు. అసలు "అలిపిరి" అనే పేరే ఒక విచిత్రమైన పేరు లాగా ఉంది కదా ? మన తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం ఇలా ఏ భాషలోనూ ఈ " అలిపిరి " అనే పదం లేదు. అయితే, "అలిపిరి" అనే ఈ పదం ఎలా పుట్టింది ? దీని వెనుక చరిత్ర ఏమిటి? అనే విషయం మన చరిత్రని నిశితంగా గమనించినట్లయితే ఆశ్చర్యకరమైన యదార్థ సంఘటలను గురించి మనం తెలుసుకోవచ్చు. పూర్వం ఐదు వందల సంవత్సరాల క్రితం," తిరుపతి "నగరం ఇప్పటి లాగా లేదు. ఇప్పుడు "అలిపిరి" అని పిలుస్తున్న ప్రాంతానికి– "అలిపిరి" అన్న పేరు కూడా లేదు. అది (1656–1668) ప్రాంతం. ఢిల్లీలో మొఘల్ చక్రవర్తులు పాలిస్తున్న సమయం. శ్రీ కృష్ణ దేవరాయల అనంతరం జరిగిన "రాక్షసి తంగడి తళ్ళికోట "మొ,యుద్ధాల తర్వాత, విజయనగరం రాజుల ప్రాబల్యం తగ్గింది. అప్పుడు నిజాం నవాబు రాయల సీమ ప్రాంతాన్ని ఆక్రమించాడు. ఆ సమయంలో హిందువులను, హిందూ సానుభూతిపరులను, సాధుసంతులను చాలా దారుణంగా హింసించారు. పదిహేడో శతాబ్దం చివరిలో ఢిల్లీ ఆదేశాల మేరకు, హైదరాబాద్ నిజాం ప్రభుత్వం ఫర్మానా (ఆర్డర్) మేరకు సుల్తాన్ అబ్దుల్లా – కుతుబ్ షా వజీర్ల సైన్యం, "ఆలీ" అనే అత్యంత కరడుగట్టిన మహమ్మదీయుని నేతృత్వంలో, కడప, కర్నూలు, నెల్లూరులలో దారుణంగా దాడులు చేసి దేవాలయాలను ధ్వంసం చేసారు. ఆ తరువాత "ఆలీ" సైన్యం తిరుపతికి చేరుకుంది. అప్పుడు, తిరుపతి చిన్న గ్రామం. ఇప్పుడు "మంచినీళ్ళ కుంట" అని చెప్పుకుంటున్న " నరసింహ తీర్థమే "అప్పటి తిరుపతి గ్రామం. ఇక్కడ ఒక నరసింహ స్వామి మందిరం ఉంది, దానికి ప్రజలు నిత్యం ధూప, దీప, నైవేద్యాలు సమర్పిస్తుండేవారు. చరిత్ర తెలిసిన పెద్దవారు ఇప్పటికీ దీనిని " నరసింహ తీర్థం రోడ్ "అనే పిలుస్తారు. ఆలీని తిరుపతికి పైకి దండయాత్రకు పంపించటానికి మూల కారణాలు రెండు : ఒకటి : శ్రీ వేంకటేశ్వర స్వామి వారు అత్యంత శక్తివంతమైన దేవుడు అనీ తిరుమల లాంటి దివ్య క్షేత్రం ఇంకొకటి లేదు, భవిష్యత్తులో ఉండబోదు అనే వైభవమ్ విశ్వాసం భారత దేశం నేల నాలుగు చెరలా ఉండడం వలన, ఈ దేవాలయం పై దాడి చేసి స్వామి వారి స్వరూపాన్ని పెకలించి కొండపై నుంచి తొలగించేస్తే, హిందువుల దేవుడు బలహీనుడనీ తద్వారా, ప్రజలందరూ " అల్లా " యే గొప్ప దేవుడని భావించి, "ఇస్లాం" మతాన్ని విధిలేక స్వీకరిస్తారని వారి పిచ్చి ఆలోచన. రెండోది : శ్రీ కృష్ణ దేవరాయలు, భక్తితో స్వామి వారికి సమర్పించుకున్న విలువ కట్టలేనన్ని వజ్రాలు, వైఢూర్యాలు, కనక పుష్యరాగాలు, కెంపులూ అపారమయిన బంగారం దోచుకెళ్ళి వాళ్ళ ఖజానా నింపుకుందామని. అయితే అప్పటి తిరుపతి గ్రామస్తులు, " ఆలీ " (కమాండర్ ఇన్ చీఫ్)ని సమీపించి నీక్కావలసింది బంగారమే కదా ! మా తిరుపతి గ్రామంలో ఉన్న స్త్రీ,పురుషుల వద్ద వున్న బంగారం అంతా ఇచ్చేస్తాం, దానితో తృప్తిపడి వెనక్కి వెళ్ళిపో, కానీ మా స్వామి వారి జోలికి రావద్దు, ఆయన మా ప్రాణం కన్నా కూడా ఎక్కువ అని విన్నవించుకున్నారు. దానికి ఆలీ అంగీకరించినట్లు నటించి వాళ్ళు స్వచ్ఛందంగా ఇచ్చిన బంగారం, ఆభరణాలు తీసుకుని, మీరు చెప్పింది బాగానే ఉంది కానీ, ఈ దేవాలయాన్ని దోచుకుని ధ్వంసం చెయ్యకపోతే నిజాం నవాబూ ఢిల్లీ సుల్తాను నా తల తీసేస్తారు కాబట్టి, తప్పదు అని తన అపార బలగాలతో ముందుకు కదిలాడు. సరిగ్గా ఇప్పుడు " అలిపిరి " అని పిలవబడుతున్న ప్రాంతాన్ని చేరుకోగానే, శ్రీ ఆది వరాహ స్వామి అవతారమైన శ్రీవారు వరాహ రూపంలో వచ్చి నిలువరించారు. మొదట కొంచెం బెదిరినా కూడా ముందుకు కదిలాడు. అంతే హఠాత్తుగా ఎవరి ప్రమేయమూ లేకుండా అతని రెండు కళ్ళూ పోయాయి, దృష్టి పోవడంతో దిక్కులేని స్థితిలో ఎంతో విలపించాడు.అప్పుడు, శ్రీ స్వామి వారి "అమృత వాణి "వాడికి వినబడింది, దైవం పైనే దాడికి సిద్ధపడ్డావా ? ఎంత ధైర్యం...? అని. అప్పుడు ఆలీ బిగ్గరగా రోదిస్తూ ... క్షమాభిక్ష అడిగి, నేత్ర దానం చెయ్యమని వేడుకున్నాడు. అప్పుడు దయార్ద్రచిత్తుడయిన స్వామి వారు, నీవు వెనుదిరిగి వెళ్ళిపో, నీకు దృష్టి వస్తుందని ఆదేశించారు. దానితో ఏమీ సాధించకుండానే రిక్త హస్తాలతో వెనుదిరిగాడు "ఆలీ". ఉర్దూ లేక హిందీ భాషలో "ఫిర్ నా" అంటే వెనక్కి మళ్ళడం, " ఫిరే ' అంటే వెనక్కి మళ్ళాడు అని అర్థం. ఎప్పుడు, ఎక్కడా ఓటమెరుగని పరమ ఆ దుర్మార్గుడైన ఆలీ వెనుతిరిగిన వెంటనే ఈ విషయం తెలుసుకున్న అందరూ "ఆలీ ఫిరే, ఆలీ ఫిరే" అని చెప్పుకునేవారు. కొన్ని సంస్థానాలకి సంబంధించిన గ్రామాలలో అయితే తిరుపతి ఆలయం మీదకు దండయాత్రకు వెళ్లిన ఆలీ తిరుపతిలోని ఒక ప్రదేశం నుంచి ముందుకెళ్లలేక వెనుదిరిగాడు "ఆలీ ఫిరే", "ఆలీ ఫిరే" అని సూచిస్తూ... చాటింపులు సైతం వేయించారు. "ఆలీ" ఏ ప్రాంతం నుంచి వెనక్కి మళ్ళాడో ఆ ప్రాంతాన్నే అప్పటివారు ప్రత్యేకంగా వచ్చి సందర్శించేవారు.ఆ ప్రదేశాన్ని చూడటానికి వెళ్ళేటప్పుడు లేదా వెళ్లి వచ్చిన తర్వాత ఎక్కడికి వెళ్లారని ఎవరైనా అడిగినప్పుడు " అలీ ఫిరే"ప్రదేశానికి వెళ్తున్నామని చెప్పేవారు. కాలక్రమంగా ఆ ఆలీ ఫిరే అనే పదం – ఆలి పిరేగా రూపాంతరం చెంది ఇప్పుడు "అలిపిరిగా స్థిరపడింది. ఇదీ మనమిప్పుడు "అలిపిరి"గా పిలుచుకునే ప్రదేశం యొక్క యదార్థమైన చరిత్ర. ఈ విధంగా శ్రీవారి మహిమ వలన ఆలీ వెనుదిరిగిన కారణంగా, ఈనాడు మనం చూస్తున్న "అలిపిరి ఏర్పడింది.

–సేనాధిపత్యం రమేష్

# కూటమికి 160 సీట్లు ఖాయం



**నూజివీడు, మే 25 (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ ల సమైక్య కూటమి కి రాష్ట్రంలో 160 అసెంబ్లీ స్థానాలు కైవసం కావడం ఖాయమని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు అన్నారు. నూజివీడు పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనతో అన్ని వర్గాల ప్రజలు విసుగు చెందినట్లు తెలిపారు. ప్రజలందరినీ జగన్ దోపిడీకి గురిచేసిన విధానం పట్ల ప్రజల్లో పూర్తిస్థాయి వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందన్నారు. యువ నాయకుడు నారా లోకేష్ పాదయాత్ర, రాజకీయ చాణుక్యుడు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పరిపాలన పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకం, భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించడం, జనసేన పార్టీ అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నిబద్ధతలతో ప్రజలంతా కూటమికి మొగ్గు చూపినట్లు చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 175 స్థానాలకు 160 స్థానాలు కూటమి కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ఇంత భారీ స్థాయిలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ప్రస్ఫుటంగా కనిపించిందన్నారు. ఏ ఈవీఎం తెరిచిన జూన్ 4వ తేదీన కూటమికి మద్దతుగా ప్రజలు వేసిన ఓట్లే కనిపిస్తాయని తెలిపారు. రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం అనివార్యమైన విషయంగా పేర్కొన్నారు. జగన్ పాలనలో అభివృద్ధి 100 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందన్నారు. చంద్రబాబు విజినరీ లీడర్ గా రాష్ట్రాన్ని సెలవేగంగా అభివృద్ధి పదం వైపు పయనింప చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు అబ్బురపడేలా రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్మిస్తారని వివరించారు. కూటమి పరిపాలన లో రాష్ట్రం జాతీయస్థాయిలో అభివృద్ధి సాధించడంతోపాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి సాధించాలని కాంక్షిస్తూ దేశ విదేశాలలోని తెలుగు ఓటర్లు ఉప్పెనల తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకుని వెళ్లినట్లు చెప్పారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే ప్రతి ఆంధ్రుడి గుండె స్పందనగా పేర్కొన్నారు. జగన్ పాలనలో శాశ్వత పథకాలు, అభివృద్ధి లేకపోవడమే వైసిపి పట్ల ప్రజలలో విముఖతకు కారణంగా తెలిపారు. రాజకీయరంగంలో 40 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేస్తారని ప్రగాఢ విశ్వసంతో ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు.

## సింహాద్రిపురంలో అద్వానంగా మారిన
# రోడ్డుతో ప్రమాదాలు



**సింహాద్రిపురం(నూజివీడు) మే 25 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు నుండి ముసునూరు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు సింహాద్రిపురం సెంటర్ ప్రాంతం తీవ్ర దుర్భరంగా మారింది. పెద్ద పెద్ద పూటి గోతులు పడి అద్వానంగా మారడంతో ప్రయాణికులు ప్రతి నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. భారీ వాహనాల రద్దీ ఈ మార్గంలో అధికంగా ఉండటంతో ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యింది.రోడ్డు ఈ దుస్థిలో ఉండటంతో వాహనదారులు ఆ గోతిలో పడి నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ రోడ్డు సమస్య ఇంత తీవ్రతగ ఉన్నప్పటికీ అధికారులు గాని, అధికార పార్టీ నాయకులు గాని ఎవరు కూడా పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. ఎమ్మెల్యే కూడా తరచు ఈ మార్గంలో పయనిస్తు అ గోతులు గుండానే వెళ్తున్నారు గాని ఇక్కడి రోడ్డుని మాత్రం అభివృద్ధి పరచడంలేదనే బావన వ్యక్తం అవుతుంది. అధికార వైసిపి నాయకుడు సబ్ కాంట్రాక్టర్ చేపడుతున్న ఈ రోడ్డు పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియని దుస్థిలో ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు నరకయాతనలను అనుభవిస్తున్నారు. అధికార పార్టీ నాయకుడు ఈ రోడ్డు పనులను చేపడుతుండటంతో అధికారులు ఆ సబ్ కాంట్రాక్టర్ ని పనులను నిలుపుదల విషయమై ప్రశ్నించడానికి సాహసించడంలేదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనం



**మైలవరం, మే 25: (ఆంధ్రపత్రిక) :** మైలవరం శాఖ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. పుస్తక సమీక్షలు చేసి నీతి కథలు చదివించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు టి. సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులుమరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాగిత కృష్ణ ప్రసాద్ పరామర్శ



**పెడన 25మే (ఆంధ్రపత్రిక) :** పెడన నియోజకవర్గ జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం నాడు విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్‌లో హార్ట్ ఎటాక్ గురై చికిత్స పొందుతున్న నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు భాస్కర్ రావు తండ్రి ని పరామర్శించిన కాగిత కృష్ణ ప్రసాద్.

## ఏబై ఒక్కవేల నూట పదహారు రూపాయల విరాళం



**కోడూరు మే 25 (ఆంధ్రపత్రిక)** కోడూరు :శివరామకృష్ణ క్షేత్రం – కోడూర సమర్పణ తోట వెంకటేష్ – సుభాషిణి గారి దంపతులు తోట వెంకటేష్ – సుభాషిణి గారి దంపతులు... వారి కుమారులు : చి "దుర్గా మల్లికార్జున,.. చి"తేజకృష్ణలు 51,116/- విరాళాన్ని అందజేశారు. లికోడూరు లోని శివరామకృష్ణ క్షేత్రం పునర్నిర్మాణం లో భాగంగా... భారీ బడ్జెట్ తో పూర్తి గ్రానైట్ తో నిర్మిస్తున్న శివరామకృష్ణ క్షేత్రానికి ... తోట వెంకటేష్ గారి కుటుంబ సభ్యులు ఏబై ఒక్క వేల నూట పదహారు రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు.. అన్నం వెంకట సుబ్బారావు, జూపూడి సుభా చంద్రబోస్, అన్నం రవి భాస్కర్, కోట వెంకట సుబ్బారావు, అన్నం శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వెంకటేష్ గారి దంపతులు మాట్లాడుతూ... మన కోడూరు శివాలయం పూర్తి గ్రానైట్ తో పునర్నిర్మించడానికి తమ వంతుగా ఏభై ఒక్క వేల నూట పదహారు రూపాయలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని... నిర్మాణ క్రమంలో మరోసారి తమ వంతుగా సహకారం అందిస్తామని అన్నారు... కమిటీ సభ్యులు వారిని అభినందించారు.

## అధైర్యపడవద్దు అండగా ఉంటాం...!

### అగ్ని బాధిత కుటుంబానికి మండలి చేయూత..



**కోడూరు మే 25 (ఆంధ్రపత్రిక) :** కోడూరు: అగ్ని బాధిత కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని అండగా ఉంటామని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు జనసేన యువ నాయకుడు మండలి వెంకట్రాం అన్నారు.రామకృష్ణాపురం గ్రామంలో గురువారం అగ్ని సంభవించి సర్వం కోల్పోయినిరాశ్రయులుగా నిలిచిన బెల్లంకొండ రత్నకుమారి కుటుంబ సభ్యులను శనివారం మండలి వెంకట్రాం పరామర్శించి ఆర్థిక చేయూత అందించారు.ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కోడూరు టిడిపి జనసేన పార్టీలో అధ్యక్షులు బండే శ్రీనివాసరావు,మర్రె పార్టీ నాయకులు శీలం అశ్విని కుమార్, దేవన బోయిన వెంకటేశ్వరరావు, అద్దంకి పాండురంగారావు పూత బోయిన కరుణకుమార్,కోట రాంబాబు,కొల్లి చినబాబు,జరుగు పోతురాజు,ముద్దినేని చందర్రావు,బొడ్డు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుని పట్ల మానవత్వం చాటిన వెలుగు ఫౌండేషన్



**మచిలీపట్నం: మే 23 (ఆంధ్రపత్రిక) :** అయినవాళ్లు లేక అనాధగా జీవన పోరాటం చేస్తున్న వయో వృద్ధుడిని మచిలీపట్నంకు చెందిన వెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపకులు చందమామ బాబు అక్కున చేర్చుకున్నారు. స్థానిక మచిలీపట్నం గొడుగుపేటకు చెందిన వంక వెంకటస్వామి ఆరు పదుల వయసులో అయినవాళ్లకు దూరంగా ఉంటూ ప్రతి నెల వచ్చే 3వేలు వృద్ధాప్య పెన్షన్ తో జీవన పోరాటం చేస్తున్నాడు. ఉండటానికి ఇల్లు కూడా లేకపోవటంతో రోడ్డు పక్కనే ఉంటూ అనేక ఇబ్బందులకు గురవుతున్నాడు. ప్రతి నెల వచ్చే 3 వేలు పెన్షన్ ని కూడా ఆకతాయిలు ఆ వృద్ధుడి నుంచి కాజేస్తుండటంతో రెండు పూటలా కడుపు నిండా తినలేని దయనీయ స్థితిని ఎదుర్కొంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చందమామ బాబు ఆ వృద్ధుడిని అక్కున చేర్చుకున్నారు. సామాజిక బాధ్యతతో ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల శాఖ అధికారులతో మాట్లాడి ఆ వృద్ధుడిని ఈడేపల్లిలోని ప్రభుత్వ వృద్ధ, వికలాంగుల ఆశ్రమంలో చేర్పించారు. ఈ సందర్భంగా శరణాలయం ఇంచార్జ్ స్టాఫ్ నర్స్ అయినా జే. లక్ష్మీదుర్గ ఆ వృద్ధుడికి ఆరోగ్య పరీక్షలు చేయించారు.

# నాలుగేళ్లుగ సాగుతున్న పనులతో నరకయాతన

- అసలు కాంట్రాక్టర్ రారు, సబ్ కాంట్రాక్టర్ పట్టించుకోరు
- పనులు జరగని రోడ్డులో పచ్చని భారీ వృక్షాల నరికివేత
- ఇది నూజివీడు – ఏలూరు రోడ్డు విస్తరణ పనుల దుస్థితి

**నూజివీడు మే 25 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా కేంద్రంని కలిపే నూజివీడు నుండి ఏలూరు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనులు గత నాలుగేళ్లుగా నత్తనడక నడుస్తుండటంతో ప్రయాణికులు నరకయాతనలు అనుభవిస్తున్నారు. నూజివీడు బైపాస్ నుండి పోతురెడ్డిపల్లి, సింహాద్రిపురం ముసునూరు, గోపవరం, వేల్పుచర్ల మీదుగా సింగవరం, అడ్డ రోడ్డు వరకు 23 కిలోమీటర్లు సింగల్ రోడ్డు గా ఉన్న 12 అడుగుల రహదారిని 11 అడుగులు పెంచి 23 అడుగుల రెండు లైన్ల రహదారిగా విస్తరణ చేపట్టే పనులు 2019 లో ప్రారంభమయ్యాయి. ఎన్ డి బి నిధులు 47 కోట్ల 20 లక్షల అంచనాలతో హైదరాబాద్ కు చెందిన రిత్విక్ అండ్ పృథ్వి కన్స్ట్రక్షన్ కంపెనీ పనులు చేయడానికి ముందుకు వచ్చింది. కన్స్ట్రక్షన్ కంపెనీ కి నూజివీడు నియోజకవర్గ అధికారపార్టీకి చెందిన ఓ నాయకుడు సబ్ కాంట్రాక్టర్ గా అవతారం ఎత్తి పనులను చేపడుతున్నారు. ప్రారంభంలో కొంతవరకు పనులు చేపట్టినప్పటికీ ఆ తదనంతరం బిల్లుల చెల్లింపు సక్రమంగా జరగడంలేదని ఆ పనులను నాలుగేళ్ల నుండి పూర్తిగా నిలిపేశారు. అన్నవనేని వారి గూడెం అడ్డరోడ్డు నుండి ముసునూరు అడ్డ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పేరట ప్రస్తుతం ఉన్న రోడ్డుకి ఇరువైపులా అటు అయిదున్నర ఇటు అయిదున్నర అడుగులు మేర రోడ్డును విస్తరించి మెటల్ ని కూడా పరిచారు. మెటల్ ని పరిచిన అనంతరం బీటీ లేయర్ వెయ్యకుండా అలా అసంపూర్తిగా పనులను ఆపేసి నాలుగేళ్లు కావస్తుంది. అయినప్పటికీ నేటికీ ఆ పనులు తిరిగి ప్రారంభం కాలేదు. మార్చిలో జరిగిన మహాశివరాత్రి బలివే తిరునాళ్ళకు లక్షలాది భక్తులు తరలి వచ్చారు. నూజివీడు నుండి ఈ అసంపూర్తి రోడ్డు గుండానే బలివే వెళ్లే క్రమంలో వాహనదారులు లేచిపోయిన కంకర రోడ్డుపై ప్రయాణించే క్రమంలో అనేక అవస్థలకు, ప్రమాదాలకు గురయ్యారు. విస్తరణ ప్యాకేజీలో పనులు జరగడంతో ఈ రోడ్డుకి మరమత్తు పనులను సైతం చేపట్టడానికి అవకాశం లేని దుస్థిలో నూజివీడు నుండి ముసునూరు, గోపవరం, వేల్పుచర్ల గుండా ఏలూరు వెళ్లే వాహనదారులు నాలుగేళ్లుగా నరకయాతనని పడుతున్నారు. మరల ఈ నెలలో మహాశివరాత్రి వస్తుంది బలివే శ్రీ రామలింగేశ్వరస్వామి దర్శనార్థం వచ్చే లక్షలాది భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అయినప్పటికీ ఈ రోడ్డునిర్మాణ పనులను నేటికి ప్రారంభించకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**- నత్త నడకన జరిగే పనులకు పచ్చని భారీ వృక్షాలు నరికివేత**

వేల్పుచర్ల సింగవరం అడ్డరోడ్డు నుండి విస్తరణ పనులను చేపట్టి అసంపూర్తిగా ఆలా నాలుగేళ్లుగా వదిలేసిన సబ్ కాంట్రాక్టర్, విస్తరణ పనులంటు గత ఏడాది తిరిగి హడావుడి చేసి నేలపాటి వారి కుంట నుండి ముసునూరు శిల్క్ నగర్ అడ్డరోడ్డు వరకు రోడ్డుకి ఇరువైపుల విస్తరించి ఉన్న పచ్చని భారీ వృక్షాలను తెగనరికారు. పచ్చని మైదానంగా పేరుబడిన నేలపాటివారికుంట – ముసునూరు రోడ్డు నాలుగేళ్లుగా నత్తనడకన నడుస్తున్న రోడ్డు విస్తరణ దెబ్బతో ప్రస్తుతం భారీ వృక్షాలు అన్ని నరికివేతకు గురై నేలవారి పచ్చని రోడ్డు అంతా మోడు బారి పొయి ప్రస్తుతం దర్శనమిస్తుంది. నాగేంద్రపురం, సింహాద్రిపురం, వేల్పుచర్లలో గ్రామాల పరిధిలో సర్వే చేపట్టి రెండు వరసల రహదారి నిర్మాణానికై కావాల్సిన భూమిని సేకరించాల్సిన పరిస్థులు నెలకొన్నాయి. నూజివీడు గత సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజింద్రన్ పలుమార్లు ఈ రోడ్డుని సందర్శించి భూ సేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది. సాధారణ ఎన్నికలు సమీపిస్తుండటంతో నూజివీడు – ఏలూరు రోడ్డు విస్తరణ పనులు గుర్తుకు వచ్చి హడావుడి చేస్తున్నారని అయితే ఈ పనులు ఎప్పుడు ప్రారంభం అవుతాయో, ఎప్పటికి పూర్తవుతాయో తెలియవనే ఆరోపణలు సర్వత్రా అప్పట్లో వ్యక్తం అయ్యాయి. ఈ విస్తరణ పనులు చేపట్టి నాలుగేళ్లు అవుతుంటే అప్పటి నుండి పట్టించుకోని అధికారులు, అధికార పార్టీ నాయకులు రోడ్డు విస్తరణ పనులతో ఏదో బ్రహ్మాండం బద్దలు అవుతుంది అన్నట్లు ఏడాది క్రితం తీవ్ర హడావుడి చెయ్యడం పట్ల విమర్శలు అప్పట్లో వ్యక్తం అయ్యాయి. కన్ స్ట్రక్షన్ కంపెనీ స్వయంగా చేపడితే ఈ రోడ్డు పనులు ఎప్పుడో పూర్తయ్యి ఉండేవని, పర్సెంటేజీల కక్కుర్తితో సబ్ కాంట్రాక్టర్ రంగ ప్రవేశం చెయ్యడంతోనే ఈ సమస్య తలెత్తిందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. నాలుగేళ్లుగా నత్త నడకన కొనసాగుతున్న విస్తరణ పనులు ఎప్పటికి ప్రారంభం అవుతాయో అంతు చిక్కని ప్రశ్నగా మారింది. బిల్లులు చెల్లింపులు ఆలస్యం అవుతున్నదనే కారణంతో రోడ్డు ప్రక్కన భారీ వృక్షాలను తెగ నరికి ఆ వృక్షాలు అమ్మిన 18 లక్షల అమౌంట్ ని కాంట్రాక్టర్ కి బదలాయించారనే ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి.

**- పనులు ఎప్పుడు చేపడతారో చెప్పలేం : ఆర్ అండ్ బి డీ ఈ ఈ : సి హెచ్ బాబురావు**

నూజివీడు – ఏలూరు రోడ్డు విస్తరణ పనులు తిరిగి ఎప్పుడు ప్రారంభం అవుతాయో చెప్పలేమని నూజివీడు ఆర్ అండ్ బి డీఈఈ సిహెచ్ బాబూరావు విలేకర్లకు తెలిపారు. రిత్విక్ అండ్ పృథ్వి కన్ స్ట్రక్షన్ కంపెనీ 13 రోడ్లు కలిపి ఒక ప్యాకేజీగా పనులను చేపడుతోందని 12 రోడ్లు పనులు పూర్తయ్యాయని ఈ రోడ్డు ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమన్నారు. ప్యాకేజి పనులలో ఉండటం కారణంగా వేరే నిధులు మంజూరు చేసి మరమత్తులు చేపట్టడానికి కూడా ఆస్కారం లేకుండా పోయిందన్నారు

## డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్
# పరీక్ష ప్రశాంతం...

### 1460 మంది అభ్యర్థులకు గాను 888 మంది హాజరు..
### జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

**విజయవాడ, మే 25 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉద్యోగాలకు నిర్వహించిన పరీక్ష ను ప్రశాంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు తెలిపారు. ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ విభాగంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉద్యోగాలకు శనివారం పరీక్ష నిర్వహించినట్లు ఈ పరీక్షకు 1460 మంది అభ్యర్థులకు గాను 888 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. ఆన్‌లైన్‌విధానంలో ఈ పరీక్షను యెనిమిది పరీక్ష కేంద్రాలలో నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష ను ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు నిర్వహించామన్నారు.

# డ్రైవింగ్ సర్టిఫికెట్లు అందచేత

### ఐలా చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్




**విజయవాడ, మే 25 (ఆంధ్రపత్రిక) :** ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చి సెంటరులో 32 రోజులపాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న 1070వ బ్యాచ్ ట్రైనీలకి ఐలా (ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ, ఆటోనగర్) చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ సర్టిఫికెట్లు అందచేశారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం అంపాపురంలో మోడల్ డ్రైవింగ్ స్కూలు ఆవరణలో శనివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 274 ఎకరాల్లో విస్తరించి లక్షమందికి జీవనోపాధి కల్పిస్తున్న విజయవాడ జవహర్ ఆటోనగర్ నుండి కేంద్రానికి 400 కోట్ల రూపాయల మేర జీఎస్టీ చెల్లింపులు జరుగుతున్నాయని, అయితే గత ఐదేళ్ల కాలంలో గణనీయంగా ఆదాయం తగ్గిందని, ప్రభుత్వ పన్నులవిధానం వల్ల రవాణారంగం నష్టాల్లో ఉందన్నారు. వాహనంపై నియంత్రణ ఉండాలంటే డ్రైవర్లు గంటకు 50 కిమీ మించకుండా పరిమిత వేగంతో వాహనం నడపాలని, సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలని దుర్గాప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా మోడల్ డ్రైవింగ్ స్కూలుకు దుర్గాప్రసాద్, రత్నకుమారి దంపతులు వాటర్ ట్యాంకరు బహూకరించారు. రక్తదానం చేసిన ట్రైనీలకు ఐలా కార్యదర్శి అన్నే శివ, ఆటోనగర్ ఎలక్ట్రీషియన్ల సంఘం అధ్యక్షులు డాక్టర్ అబ్దుల్ కలాం, శ్రీమతి సుంకర రత్నకుమారి ప్రశంసపత్రాలు అందచేశారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా అధ్యక్షతన జరిగిన సభలో ఉపాధ్యక్షులు కాజ వెంకటసత్య చలపతిరావు, ప్రధానకార్యదర్శి అల్లాడ వీరవెంకట సత్యనారాయణ,కార్యదర్శి రావి శరత్ బాబు, కోశాధికారి పొట్లూరి చంద్రశేఖర రావు, మాజీ ప్రధాన కార్యదర్శి టి.జి.వి.ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు, కోశాధికారి నాదెళ్ల కృష్ణ, ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ స్టోర్స్ ఉపాధ్యక్షులు పరుచూరి సుబ్రమణ్యం, కార్యదర్శి కోనేరు జగదీశ్వరరావు, సభ్యులు గుత్తా భాస్కరరావు, గోపీచంద్, ప్రేమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## శాంసంగ్ సాల్వ్ ఫర్ టుమారోలో
# హైదరాబాద్ విద్యార్థులు



**గుంటూరుమే 25 (ఆంధ్రపత్రిక) :** హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సామ్సంగ్ ఇండియా ఒక రోడ్ షోను నిర్వహించింది. దీనిలో ఇనిస్టిట్యూట్ కు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి సాల్వ్ ఫర్ టుమారోలో పాల్గొనాలనే తమ ఉద్దేశాన్ని ప్రదర్శించారు. సామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో అనేది జాతీయ విద్య, ఆవిష్కరణల పోటీ, ఇది దేశంలోని తరువాతి తరంలో వినూత్న ఆలోచన, సమస్య పరిష్కార సంస్కృతిని ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. విద్యార్థులు ముందుకు వచ్చి డ్రోన్ టెక్నాలజీ ద్వారా సముద్ర సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ వంటి వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టెక్నాలజీ ఔత్సాహికుడు, డాష్ డైనమిక్, క్యూట్కక్స్ యజమాని రాబిన్ సింగ్ హాజరయ్యారు. సామ్సంగ్ ఇటీవలే 'సాల్వ్ ఫర్ టుమారో" మూడవ సీజన్ కోసం ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ స్టార్టప్ హబ్, ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్ఫర్ ఐఐటి ఢిల్లీ, భారతదేశంలోని ఐక్యరాజ్యసమితితో తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది.

## విజయవాడకు చేరుకున్న
# ఎస్ఐ- యుకె యూనివర్సిటీ ఫెయిర్

**విజయవాడ, మే 25 (ఆంధ్రపత్రిక) :**యుకె ఆధారిత అంతర్జాతీయ విద్యా సలహా సంస్థ, విశ్వసనీయ యుకె విశ్వవిద్యాలయ భాగస్వామి, ఎస్ఐ – యుకె ఇండియా విజయవాడలో ఈ నెల 29న యుకె యూనివర్సిటీ ఫెయిర్‌ను నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ ఫెయిర్ నోవాటెల్ లో జరుగుతుంది. ఈ సంవత్సరం, 10కి పైగా గౌరవనీయమైన యుకె విశ్వవిద్యాలయాలైన యూనివర్శిటీ కాలేజ్ లండన్, యూనివర్సిటీ ఆఫ్ సర్రే, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్, యూనివర్శిటీ ఆఫ్ వాల్వర్ హాంప్టన్, లండన్ మెట్రోపాలిటన్ యూనివర్శిటీ, నార్తంబ్రియా యూనివర్శిటీ, మరెన్నో యూనివర్సి టీల ప్రతినిధులు రానున్నారు. యుకెలో అందుబాటులో ఉన్న విభిన్న విద్యా అవకాశాలను అన్వేషించ డానికి విద్యార్థులకు ప్రత్యేకమైన అవకాశాన్ని అందించడం ఈ ఫెయిర్ లక్ష్యం.ఈ ఫెయిర్‌కు హాజరైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ ప్రొవైడర్‌లు, అడ్మిషన్స్ కన్సల్టెంట్‌లతో చర్చించే అవకాశం ఉంటుంది.

# కీ 'లేడీ' లీలావతి

### మాయ మాటలు చెప్పి కోటిన్నర కాజేసిన మాయలేడి



**గుడివాడ 25మే (ఆంధ్రపత్రిక) ;** నమ్మించి మోసం చేసింది ఓ మాయలేడి. కృష్ణా జిల్లా గుడివాడలో అమాయకులకు మాయ మాటలు చెప్పి కోటిన్నర కాజేసింది మాయలేడి. గుడివాడలో తాజాగా ఈ ఘటన వెలుగు చూసింది.మాయ లేడి లీలావతిపై చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలంటూ రూరల్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. ప్రైవేటు బ్యాంకులు, మైక్రో ఫైనాన్స్ సంస్థల్లో రుణాలు ఇప్పిస్తానంటూ లీలావతి మాయమాటలు చెప్పింది. లక్ష్మీ నగర్ కాలనీ, బాపూజీ నగర్, చౌదరి పేట, ఆర్టీసీ కాలనీ, టీడ్కో కాలనీ, జగనన్న కాలనీల్లోని మహిళలతో 60 గ్రూపులు ఏర్పాటు చేసింది. గ్రూపుల్లోని సభ్యులకు మంజూరైన రుణాల్లో మాయ మాటలు చెప్పి కోటిన్నర తీసుకుంది. రుణాలు ఇప్పిస్తానంటూ పలువురి వద్ద బంగారు ఆభరణాలు తీసుకొని తాకట్టు పెట్టింది. రుణాలు చెల్లించకపోవడంతో, బ్యాంకుల ప్రతినిధులు బాధితుల ఇళ్లకు రావడంతో వారు లీలావతి కోసం వెతికారు. ఆమె అప్పటికే అక్కడి నుంచి వెళ్లిపోయింది. లీలావతి హైదరాబాదులోని మియాపూర్‌లో ఉందని తెలుసుకుని అక్కడికి వెళ్లి ప్రశ్నించిన ప్రయోజనం లేకపోయింది. ఈ క్రమంలోనే బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదగు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# రేపటి నుండి బోయకొండ గంగమ్మ జాతర ప్రారంభం



**బంగారుపాళ్యం,మే25 (ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాళ్యం మండలంలో వజ్రాలపురం గంగమ్మ జాతర అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దేవస్థానం 25వ వార్షికోత్సవ గంగమ్మ జాతరకు తరలి రావాలని శనివారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆలయ ధర్మకర్త రాధమ్మ కృష్ణప్ప,కమిటీ సభ్యులు కోరారు.ఈ మహోత్సవ కార్యక్రమ వివరాలు 27 -5-24 నుండి 29వతేది వరకు జరుగునని 27వతేది సోమవారం ఉ 6.30 గంటలకి కలసి స్థాపన చండీ హెూమం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు 28-5 మంగళవారం ఉదయం 6 గంటలకి అభిషేకం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ 9 గంటలకి అంబిల్లు,పొంగళ్ళు మధ్యాహ్నం 12 గంటలకి అన్నదానం అమ్మవారిని దర్శించిన ప్రతి మహిళకు అమ్మవారి అభిషేకించిన పసుపు కుంకుమ జాకెట్టు అన్న ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.సాయంకాలం 7 గంటలకి సంగీత, అన్నమయ్య, సంకీర్తనలు,జానపద క్లాసికల్ డాన్స్ ప్రోగ్రామ్స్ కార్యక్రమాలు జరుగునని, 29-5 బుధవారం,ఉ 6.30 గంటలకు అమ్మ వారి అభిషేక పూజ సాయంత్రం 4 గంటలకు అమ్మవారి ఊరేగింపు అమ్మవారి సన్నిధి నుండి బొమ్మాయిపల్లి, కురపల్లి, తిమ్మోజిపల్లి, మాధవ నగర్, బంగారు పాళ్యం,తగ్గువారిపల్లి, కరిడివారిపల్లి,రామానాయుడు పాళ్యం మీదుగా అమ్మవారి సన్నిధి వరకు మేళా తాళాలతో అతి వైభవంగా నిర్వహించబడును భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జాతరను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహకులు గోపి,పురుషోత్తం,ఈశ్వర్ నాయుడు,కమిటీ సభ్యులు బుసా నాగరాజ గౌడ్,శివలింగయ్య, రాజేంద్రనాయుడు, రామూర్తినాయుడు, శంకరయ్య, మురళి,బాబు,కుప్పా నాయుడు,వేలు,వేణుగోపాల్ నాయుడు,పట్టాభి,బుజ్జి,మేనేజర్ మొగిలప్ప, బొమ్మాయిపల్లి యువత పాల్గొన్నారు.

## పుట్టినరోజున అన్నదానం చేసిన టిడిపి నేత హరిప్రసాద్



**బంగారుపాళ్యం,మే 25(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో నిత్యం పేదల ఆకలి తీర్చుతున్న అన్నా క్యాంటీన్ ద్వారా శనివారం చిత్తూరు పార్ల మెంటు టిడిపి బిసి సెల్ కార్యదర్శి టి.కె.హరిప్రసాద్ జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో జనార్దన్ గౌడ్,తుంబకుప్పం రమేష్,మాధవనాయుడు, గురుస్వామి యాదవ్,మదుపోలూరు సూరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు



**బంగారుపాళ్యం,మే 25(ఆంధ్రపత్రిక):**రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్ శనివారం కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని ప్రెస్ మీట్ లో పాల్గొనడం జరిగింది.వారిని పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు కోక ప్రకాష్ నాయుడు, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్,రాష్ట్ర సర్పంచ్ సంఘం కార్యదర్శి కుప్పాల మురళి,రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ఉపాధ్యక్షులు సింగంచెట్టి సుబ్బరామయ్య రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు కిరణ్ యాదవ్, పూతలపట్టు సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు, చెట్టేరి సర్పంచ్ అనిల్ బంగారుపాళ్యం మాజీ జెడ్పిటిసి మహేంద్ర, కుప్పాల గురుస్వామి, తిరుమల నాయుడు,పెరుమాళ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో టిడిపి నేత బోండా ఉమామహేశ్వరరావు



**బంగారుపాళ్యం,మే 25(ఆంధ్రపత్రిక):**చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దర్శనానికి విచ్చేసిన రాష్ట్ర టిడిపి నాయకులు బోండా ఉమామహేశ్వరరావును బంగారుపాళ్యం మండలానికి చెందిన టిడిపి నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో బంగారు పాళ్యం మాజీ జెడ్పిటిసి కళావతి మహేంద్ర,సంక్రాంతిపల్లి మాజీ సర్పంచ్ పెరుమాళ్ యాదవ్,కుప్పాల గురుస్వామి పాల్గొన్నారు.

## సోమల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి.



**సోమల ,మే 25(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని సోమల పోలీస్ స్టేషన్ ను శనివారం జిల్లా ఎస్.పి.మణికంత ఛందోల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ లలో పోల్ డే మరియు పోస్ట్ పోల్ వైలేషన్ గురించి వివరాలు సేకరించారు. ఈక్రమంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ కౌంటింగ్ రోజు న ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు తగిన సూచనలు చేశారు. అలాగే మండలం లో విజయోత్సవ ర్యాలీ లు నిర్వహించరాదని తెలిపారు. మండలం చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే ఎవ్వరిని ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ క్రమంలో ప్రజలు ,రాజకీయ నాయకులు పోలీసులు కు సహరించాలని తెలిపారు. ఈ యన వెంట చౌడేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి ,ఎస్.ఐ.వి.నరసింహులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వమే

### - తిరుపతి ఎంపీ అభ్యర్థి చింతా మోహన్



**గూడూరు,మే 25(ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో , కేంద్రంలో వైసిపి , బిజెపి పార్టీలకు అనుకూల పరిస్థితులు లేవని ప్రజల మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ అభ్యర్థి చింతామోహన్ వెల్లడించారు.శనివారంగూడూరు పట్టణం లోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చింతా మోహన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఓటర్ల ను అనేక విధాలుగా ప్రభావితం చేశారని అయితే విజ్ఞతతో ఓటర్లు ఓటు వేశారని పేర్కొన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వెంటనే దుగరాజపట్నం పోర్టు నిర్మాణం పనులు ప్రారంభమయ్యేలా చూస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో డాక్టర్ రామకృష్ణారావు పూల చంద్రశేఖర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హరియాన్ చెరువులో పోలీసులచే కార్డెన్ సర్చ్

### పోలీసుల చర్యలకు గురికాకండి- ప్రశాంతంగా జీవించండి: ఎస్.ఐ. పి. వెంకటేశ్వర్లు.



**చెన్నేకొత్తపల్లి మే 25 (ఆంధ్రపత్రిక ):** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్.పి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శనివారం చెన్నేకొత్తపల్లి మండలంలో ని హరియాన్ చెరువు గ్రామంలో ఎస్. ఐ. పి వెంకటేశ్వర్లు తన సిబ్బంది తో పాటు ఎ. పి.ఎస్.పి పోలీసుల తో కలిసి తెల్లవారుజామున 5 గంటల కు గ్రామంలోకి కార్డెన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామం నందు కల ప్రజల శాంతి జీవనానికి ఇబ్బందులకు గురిచేసే వారి ఇళ్లు, పాత లిక్కర్ కేసు లలో ఉన్న వారి ఇళ్లు సోదా చేసి వారికీ గట్టిగా హెచ్చరించారు. అలాగే గ్రామం నందు వాహనాల యొక్క రికార్డ్ లను కూడా తనిఖీ చెయ్యడం జరిగిందన్నారు. ఈ క్రమంలో గ్రామం నందు 06 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి సంబంధిత రికార్డ్ లను చెక్ చేసారు, అనంతరం గ్రామం నందు గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలతో పలు విషయాలపై చర్చించారు. రాబోయే రోజులలో శాంతి భద్రతలకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీసుల చర్యలకు గురికావద్దండి, ప్రశాంతంగా బ్రతకాలని మరొక విధంగా చేసినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి అని వారికీ హెచ్చరించడం జరిగింది అన్నారు.

## పిల్లల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### -అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ....



**హిందూపురం, మే 25 ( ఆంధ్రపత్రిక ) :** తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతాయుతంగా మెలగాలని అదనపు జిల్లా జడ్జి కం పల్లె శైలజ సూచించారు. శనివారం పరిగి మండల పరిధి లోని కొడిగినహల్లి స్పిన్నింగ్ మిల్లులో విలువ జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. తొలుత మిల్లులో జరుగు తున్న ఉత్పత్తి తదితర వివరాలను స్థానిక అధికారులతో అడిగి తెలుసుకున్నారు. దూది నుండి దారం తీసే విధానం, నాణ్యమైన దారం ఎలా తీస్తారు, నాణ్యతను గుర్తించే విధానం, పత్తి బేళ్ళ తయారీ, ప్యాకింగ్, రవాణా తదితర అంశాలపై ఆయా విభాగాల్లో కలియ తిరుగుతూ యంత్రాల పని చేసే విధా నంపై జడ్జి పరిశీలించారు. ప్రస్తుతం మిల్లులో కార్మికుల కోసం అమలు చేస్తున్న విధివిధానాలపై అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడు తూ కార్మికులు హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాల న్నారు. అదే విధంగా తమ పిల్లలను తప్పనిసరిగా విద్యావంతు లుగా తీర్చిదిద్దే ందుకు కృషిచేయా లి సూచించారు. తల్లిదండ్రులు లేని చిన్నారుల పట్ల కూడా బాధ్యతగా వ్యవ హరించాలన్నారు. ఇలాంటి వారిని చేరదీసి అవకా శం ఉన్నంత వరకు ప్రయో జకు లుగా తీర్చిదిద్దాలన్నారు.

అదేవిధంగా ఆర్థికం గా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తులు ఉచిత న్యాయం కోసం ఎప్పుడైనా న్యాయస్థానాలను ఆశ్రయిం చవచ్చని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకా లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభు త్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, మిల్లు జనరల్ మేనేజర్ సుబ్బ రాజు, వివిధ విభాగాల ప్రధానాధికారులు నరసింహస్వామి, సునీల్ బాబు, సురేష్ బాబు, లోక్ అదాలత్ సిబ్బంది శారద, హేమావతి, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎంఈఓ గంగప్ప ను సస్పెండ్ చేయండి

### -ప్రగతిశీల విద్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర




**హిందూపురం, మే 25 ( ఆంధ్రపత్రిక ) :** తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతాయుతంగా మెలగాలని అదనపు జిల్లా జడ్జి కం పల్లె శైలజ సూచించారు. శనివారం పరిగి మండల పరిధి లోని కొడిగినహల్లి స్పిన్నింగ్ మిల్లులో విలువ జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. తొలుత మిల్లులో జరుగు తున్న ఉత్పత్తి తదితర వివరాలను స్థానిక అధికారులతో అడిగి తెలుసుకున్నారు. దూది నుండి దారం తీసే విధానం, నాణ్యమైన దారం ఎలా తీస్తారు, నాణ్యతను గుర్తించే విధానం, పత్తి బేళ్ళ తయారీ, ప్యాకింగ్, రవాణా తదితర అంశాలపై ఆయా విభాగా ల్లో కలియ తిరుగుతూ యంత్రాల పని చేసే విధా నంపై జడ్జి పరిశీలించారు. ప్రస్తుతం మిల్లులో కార్మికుల కోసం అమలు చేస్తున్న విధివిధానాలపై అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడు తూ కార్మికులు హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాల న్నారు. అదే విధంగా తమ పిల్లలను తప్పనిసరిగా విద్యావంతు లుగా తీర్చిదిద్దే ందుకు కృషిచేయా లి సూచించారు. తల్లిదండ్రులు లేని చిన్నారుల పట్ల కూడా బాధ్యతగా వ్యవ హరించాలన్నారు. ఇలాంటి వారిని చేరదీసి అవకా శం ఉన్నంత వరకు ప్రయో జకు లుగా తీర్చిదిద్దాలన్నారు.అదేవిధంగా ఆర్థికం గా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తులు ఉచిత న్యాయం కోసం ఎప్పుడైనా న్యాయస్థానాలను ఆశ్రయిం చవచ్చని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకా లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభు త్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, మిల్లు జనరల్ మేనేజర్ సుబ్బ రాజు, వివిధ విభాగాల ప్రధానాధికారులు నరసింహస్వామి, సునీల్ బాబు, సురేష్ బాబు, లోక్ అదాలత్ సిబ్బంది శారద, హేమావతి, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## తిరుమలలో జూన్ నెలలో విశేష ఉత్సవాలు

**తిరుమల,మే 25 ( ఆంధ్రపత్రిక ) :** జూన్ నెలలో తిరుమలలో జరిగే విశేష ఉత్సవాలను టిటిడి వెల్లడించింది. జూన్ 1 నుండి 5వ తేదీ వరకు తిరుమలలో ఆకాశగంగా - అంజనాద్రి - బాల ఆంజనేయ స్వామివారి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలు జరుగుతాయి.

జూన్ 2న మహి జయంతి, 19 నుండి 21వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం, 20న శ్రీ నాథమునుల వర్ష తిరు నక్షత్రం, 22న పౌర్ణమి గరుడసేవ జరుగనున్నది.

## కంచిలో మొగిలి భజన బృందంచే భజన కార్యక్రమం



**బంగారుపాళ్యం,మే 25(ఆంధ్రపత్రిక):** కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామివారి జన్మదినం సందర్భంగా చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామానికి చెందిన పండితరత్న బిరుదాంకితులు పాణ్యం శ్రీనివాస శర్మ 10 రోజులు ముందు స్వామివారిని కలిసినపుడు కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు 24 తేదీ జరిగే పూజలలో జరిగే కార్యక్రమంలో మొగిలి భజన బృందంచే కంచి పురవీధుల్లోని నాలుగు మాడా వీధుల్లో భజన చేయండి అని అన్నారు.స్వామి అనుగ్రహంతో భజన బృందం కంచి మాడా వీధుల్లో భజన చేపట్టడం జరిగింది.మాకు అవకాశం కల్పించిన స్వామి వారికి రుణపడి ఉంటామని పాణ్యం శ్రీనివాస శర్మ,భజన బృందం సభ్యులు తెలిపారు.

## రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



**గూడూరు,మే 25(ఆంధ్రపత్రిక):** శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు ,విజయవాడ రైల్వే డివిజన్ డి.ఆర్.యు.సి.సి. మెంబర్ రొటేరియన్ (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతమ్ తో రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ మా అమ్మ ద్వారా ఈ వృద్ధాశ్రయం కి వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం రోటరీ క్లబ్ వెస్ట్ అధ్యక్షుడు సనత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్ర మం నిర్వహించడం అభినందనీయం అన్నారు.. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ , రోటరీ క్లబ్ వెస్ట్ అధ్యక్షుడు సనత్ కుమార్ రెడ్డి, రామ్మోహన్ ,బలరాం రెడ్డి, కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.

## వైభవంగా రధోత్సవం



**గూడూరు,మే 25(ఆంధ్రపత్రిక):**గూడూరు పట్టణంలోని కరణాల వీధిలో వెలసి ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. స్వామి, అమ్మవార్లకు విశేష అలంకరణ ఏర్పాటు చేసి దాతల సహకారంతో నూతనంగా తయారు చేయించిన రథంలో నిలిపి మంగళ వాయిద్యాలతో పట్టణ పురవీధుల్లో రథోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ రథోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు .

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..




**సోమల ,మే 25(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా సోమల మండలం లో ఎస్.ఐ. నరసిం హులు ఆధ్వర్యంలో తిరుపతి ,పుంగనూరు రోడ్డులో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ క్రమంలో ఆయన మాట్లా డుతూ వా హనదారులు మద్యం మత్తులో వాహనాలు ను నడపరాదని తెలి పారు. అలాగే ప్రభుత్వం వారు నూతనంగా ప్రవేశా ఎట్టిన అపరాధ రుసుములు గురించి తెలియ జేసారు. రోడ్డు రావనా శాఖ వారిని బంధన లు పాటించని వాహన దారులకు నూతన జి.ఓ.ప్రకారం అధిక మొత్తంలో అపరాధ రుసుము వసూలు చేస్తారని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

### - క్లస్టర్ ఇంచార్జ్ కాశీం వలి !



**నందవరం మే 24 ( ఆంధ్రపత్రిక):** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్య తని నందవరం మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్,మాచపురం మాజీ సర్పంచ్ కాసిం వలి అన్నరు.ఖాసిం వలి ఆయన సతీమణి కరిష్మా భాను మాచా పురం గ్రామంలో మొక్కలను నాటడం జరిగింది.ఈ సందర్భంగా ఖాసింవలి మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఇంటి ముందు చెట్లను పెంచు కోవాల న్నారు. వాహనాల రద్దీవలన,ప్లాస్టిక్ వినియోగం వలన, సెల్ ఫోన్,ఇంటర్నెట్ వినియోగం వలన వాతావరణం కలుషి తం చెంది పక్షులు,చిన్నచిన్న జీవరాసులు అంతరించిపోయాయన్నారు.ఈ కలుషితమైన వాతావరణం వలన మనిషి మనుగడకు ముప్పు వాటిల్లుతుందన్నారు.వాతావరణ కలుషి తం వలన అనేకమైన రోగా లతో మనిషి ప్రస్తుత కాలంలో ఎక్కువ రోజులు జీవించలేకపో తున్నారన్నారు. ప్రతి ఒక్కరు మొక్క లను నాటి పర్యావరణ పరిరక్షణకై కృషి చేయాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 27న యూనియన్ బ్యాంక్ సేవలపై అవగాహన సదస్సు



**హిందూపురం, మే 25 ( ఆంధ్రపత్రిక ) :** ఈనెల 27న పట్టణంలోని వాసవి ధర్మశాలలో సోమవారం ఉదయం 10 గంటలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలపై( మెగా రిటైల్ ఎక్స్పో) మెగా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు స్థానిక యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ దయాకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశంలోనే అత్యధిక గుర్తింపు పొందిన బ్యాంకుల్లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒకటని ఆయన తెలిపారు. యూనియన్ బ్యాంకు నియమ నిబంధనల మేరకు వ్యక్తిగత రుణాలతో పాటు , వ్యాపారాలకు, వాహనాలకు( కార్లు) గృహ నిర్మాణా లకు, గోల్డ్ లోన్, ఉన్నత విద్యాభివృద్ధికి విద్యా రుణాలు తదితర రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తమ బ్యాంకు ద్వారా మంజూరు చేసే రుణ సదుపాయాలపై మెగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ జితేంద్ర కుమార్ మిశ్రా హాజరవుతున్నట్లు తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలు మెగా సదస్సులో పాల్గొని అర్హత గలవారు యూనియన్ బ్యాంక్ ద్వారా రుణ సౌకర్యం పొందాలని ఆయన కోరారు.

## గుంటూరు నగరంలో రూ.2.61 లక్షల
# నకిలీ మిర్చి విత్తనాలు స్వాధీనం



గుంటూరు : మే 25( ఆంధ్రపత్రిక ): గుంటూరు నగరం ఏటుకూరు రోడ్డు లో ఉన్న సింధూరి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ " సంస్థ లో కల్తీ మిర్చి విత్తనాలు అమ్ముచున్నట్లు రాబడిన సమచారంతో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ ఇనస్పెక్టర్ జనరల్ వారి ఆదేశముల మేరకు, గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ అధికారి శ్రీ కె. ఈశ్వరరావు వారి అధికారులు, స్థానిక పట్టణ వ్యవసాయ శాఖ అధికారితో కలసి గుంటూరు నగరం ఏటుకూరు రోడ్డు లో ఉన్న "సింధూరి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్" ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. తనిఖీలలో 8.70 కిలోల కల్తీ నకిలీ మిర్చి విత్తనాలు ప్యాకింగ్ చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు కనుగొన్నారు. సంస్థ యజమానిని సదరు విత్తనాలు ఏ విధంగా వచ్చినవి అని అడుగగా అతను ఏ విధమైన సమాధానం చెప్పలేక పోయినాడు. విచారణలో సదరు యజమాని బెంగుళూరు నుండి కేజీ రూ. 20,000/- చొప్పున కొని, మార్కెట్ లో బాగా అమ్ముడు పోయే విధంగా ఆకర్షణీయ మైన ప్యాకెట్స్ లో ప్యాకింగ్ చేసి, కేజి. రూ. 80, 000/- నుండి రూ. 1,00,000/- వరకూ అమ్ముచుంటాడని తెలిపారు.

ఈ విధంగా, విత్తనాలు లూజుగా కొని, ప్యాకింగ్ చేసి అమ్మట విత్తన చట్ట ప్రకారం నేరం కావున, సంస్థ లో ఉన్న 8.70 కేజీల మిర్చి విత్తనాలు విలువ రూ. 2,61,000/- గలవి స్వాదీనం చేసుకొని, స్టానిక వ్యవసాయ అధికారిని గుంటూరు జాయింట్ కలెక్టర్ వారి కోర్టు లో '6-A కేసు నమోదు చేయాలని ఆదేశించట మైనది. పై తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్పీ కె. ఈశ్వర రావు తో వ్యవసాయ అధికారి యం.రమణ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ యం. రామచంద్రయ్య, స్థానిక వ్యవసాయ అధికారి బి. అంజి రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొనినారు. మరియు గుంటూరు జిల్లాలో ఎవరైనా నాణ్యతలేని విత్తనాలు లూజుగా కొని, ప్యాక్ చేసి అమ్ముతుంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎస్పీ తెలియచేసారు.

## ఓట్ల లెక్కింపుకు హాజరయ్యే ఏజంట్ల నెల 31లోపు వివరాలను అందించాలి
### తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి



గుంటూరు : మే 25( ఆంధ్రపత్రిక ): సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు హాజరయ్యే ఏజంట్ల వివరాలు ఈ నెల 31లోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందించాలని తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు తెలిపారు. శనివారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జూన్ 4,2024న జరగనున్న ఓట్ల లెక్కింపు పై గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజంట్లతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఓ , కమిషనర్ మాట్లాడుతూ, జూన్ 4న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతుందని, ఓట్ల లెక్కింపు సజావుగా జరగడానికి అభ్యర్థులు, ఏజెంట్లు సహకరించాలన్నారు. లెక్కింపు కేంద్రానికి హాజరయ్యే ఏజంట్లు తగిన వివరాలతో ఈ నెల 31లోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వివరాలు ఇవ్వాలన్నారు. ఏజంట్లు తప్పనిసరిగా ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలని, గుర్తింపు కార్డ్ తెచ్చుకోవాలన్నారు. లెక్కింపు కేంద్రంలోనికి ఎవ్వరికీ సెల్ ఫోన్ అనుమతి ఉండదని, కేంద్రం పరిసరాల్లో ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ డిపాజిట్ కేంద్రంలో డిపాజిట్ చేయవచ్చని పేర్కొన్నారు. జూన్ 3వ తేదీన ఆర్ఓ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్ ల్ ఓ భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్ కి తరలిస్తామని, 4వ తేదీ ఉదయం 5 గంటలకు లెక్కింపు సిబ్బందిని టేబుల్స్ వారీగా ర్యాండ మైజేషన్ మేరకు కేటాయింపు జరుగుతుందని, అభ్యర్థులు, ఏజంట్లు ఆ సమయానికి రావచ్చని, 6 గంటలకు స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేస్తామని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, 8:30 గంటలకు ఈవిఎంల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. లెక్కింపు కేంద్రంలో ఈవిఎంల లెక్కింపుకు 14, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కు 4 టేబుల్స్ ఏర్పాటు చేశామని, లెక్కింపు ప్రక్రియ అంతా సిసి కెమెరాల ద్వారా రికార్డ్ చేయబడుతుందన్నారు. సమావేశంలో ఏఆర్ఓలు వెంకట లక్ష్మి, ప్రదీప్ కుమార్, భీమరాజు, సూపరిండెంట్ పద్మనాభరావు, తూర్పు నియోజక వర్గంలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడినీ అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు వైఫల్యం
### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.జాన్సన్ బాబు




గుంటూరు : మే 25( ఆంధ్రపత్రిక ) :గుంటూరు నగరంలో కొత్తపేట మల్లయ్య లింగం భవన్ నందు ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా, గుంటూరు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలలో ముందస్తు అడ్మిషన్స్ నిర్వహిస్తూ లక్ష రూపాయలు తల్లిదండ్రుల వద్ద నుండి దోపిడీ చేస్తున్న కూడా విద్యాశాఖ అధికారులు కళ్ళకు గంతలు కట్టుకున్నట్టు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి వేల రూపాయలు దోచుకుంటున్నారని అన్నారు. మా పాఠశాలలోనే పుస్తకాలు కొనాలని యాజమాన్యం తల్లిదండ్రులను బెదిరింపులకి గురి చేస్తున్నారని అన్నారు. విద్యా సంవత్సరం మొదలవకముందే పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్స్ పేరుతో కొన్ని కార్పొరేట్ కళాశాల వారు సెలవు దినాల్లో ఉదయం 7:00 నుంచి సాయంత్రం 7:00 వరకు క్లాసులు నిర్వహించి విద్యార్థులని మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వం సీట్లను పెంచి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రభుత్వ ఇంటర్ బోర్డు గుర్తింపు లేకుండా అకాడమీల పేరుతో జూనియర్ కళాశాల నిర్వహిస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికీ అనేకసార్లు గుంటూరు జిల్లా ఆర్ఐవో జుబేర్ కి వినతిపత్రాలు ఇచ్చినా కూడా ఆ కళాశాలల వైపు కన్నెత్తి చూడలేదని అన్నారు. తక్షణమే అనుమతుల్లేని కళాశాలపై చర్యలు తీసుకోకుంటే ఆర్ ఐ ఓ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి యశ్వంత్ , వెంకటేష్, బన్నీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివిఐటి కళాశాలకు
# ఎన్.బి.ఏ టైర్1" అక్రిడిటేషన్



గుంటూరు : మే 25( ఆంధ్రపత్రిక ): వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్, మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాలకు మూడు సంవత్సరాలపాటు ప్రతిష్టాత్మక నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ టైర్1 గుర్తింపు లభించినట్లు కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. కేవలం వివిఐటి కళాశాల మాత్రమే అర్హతగలిగిన అన్ని విభాగాలలో ఎన్.బి.ఏ గుర్తింపు దక్కించుకోగలగటం విశేషం అని తెలిపారు. స్వయంప్రతిపత్తి కలిగిన కళాశాలలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ టైర్1 గుర్తింపును అందిస్తుందని వివరించారు. సి.ఎస్.ఈ, మెకానికల్, ఈ.ఈ.ఈ విభాగాలకు చెందిన ఉన్నతస్థాయి విద్యాప్రమాణాలు, అధునాతన పద్ధతులతో బోధన, పరిశ్రమ అవసరాలను గుర్తించేలా క్షేత్రస్థాయి సందర్శనలు, సుధీర్ఘ అనుభవం గల అధ్యపకులు, మౌళిక వసతులను పర్యవేక్షించిన ఎన్.బి.ఎ బృందం 2026 వరకూ టైర్1 గుర్తింపు ఉత్తర్వులు అందించినదని తెలిపారు. విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణతతో పాటు అత్యధిక సంఖ్యలో ఉపాధి, విదేశీ, ఉన్నత విద్యాఅవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా జాతీయ స్థాయి గుర్తింపు పొందగలిగినదని అన్నారు. ఎస్.బి.ఎ. గుర్తింపు పొందటం ద్వారా విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాలలో సులభంగా ప్రవేశాలను, మెరుగైన ఉపాధికల్పన అవకాశాలు అందించవచ్చని పేర్కొన్నారు. గ్రామీణప్రాంత విద్యార్థులకు మరింత నాణ్యమైన సాంకేతిక విద్య, ఉపాధి అందించటమే లక్ష్యం అన్నారు. గుర్తింపు పొందుటకు కారకులైన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రిన్సిపల్ డా? వై. మల్లిఖార్జునరెడ్డి, కళాశాల కార్యదర్శి ఎస్.బదరీప్రసాద్, సంయుక్త కార్యదర్శి మామిళపల్లి శ్రీకృష్ణ, అకడమిక్ డీన్ డా౹౹ కె.గిరిబాబు అభినందించారు.

## అద్దంకి ఎన్నికలకౌంటింగ్ కి 22 రౌండ్లు

కొరిశపాడు మే25 (ఆంధ్రపత్రిక):అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల కౌంటింగ్ జూన్ నాలుగో తేదీన బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో జరుగుతుందని అద్దంకి నియోజకవర్గం ఎన్నికల అధికారి సునీల్ కుమార్ తెలియజేశారు. నియోజకవర్గంలో మొత్తం 298 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ కోసం14 టేబుల్ లను ఏర్పాటు చేశారని మొత్తం 22 రౌండ్లలో అద్దంకి నియోజకవర్గము ఎన్నికల కౌంటింగ్ పూర్తి అవుతుందని తెలిపారు

## మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టరు డా. కే.మాధవీలత



కోరుకొండ మే 25 (ఆంధ్రపత్రిక) : జిల్లా కలెక్టరు డా. కే.మాధవీలత విధినిర్వహణలో భాగంగా శనివారం మధురపూడి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో గాడాల వద్ద యాక్సిడెంట్ కు గురైన క్షతగాత్రులను చూసి వాహనాన్ని ఆపి వారి క్షేమా సమాచారంపై సీసీనీ పంపి వాకబు చెయ్యడం జరిగింది. వెంటనే 108 అంబులెన్సు రప్పించి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి తరలించే ఏర్పాట్లను స్వయంగా దగ్గర ఉండి పర్యవేక్షించారు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తో మాట్లాడి యాక్సిడెంట్ లో గాయాలు పాలైన క్షతగాత్రులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి తగిన వైద్య సేవలు అందించాలని కలెక్టరు ఆదేశించారు.

### ప్రభుత్వ అనుమతులు లేకుండా అనధికారిక కూల్ డ్రింక్స్, సోడా
## పరిశ్రమల నడుపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు
### రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి



రాజమహేంద్రవరం, మే 25 (ఆంధ్రపత్రిక):ప్రభుత్వ అనుమతులు లేకుండా కూల్ డ్రింక్స్, సోడా పరిశ్రమలను నిర్వహిస్తే సంబందిత యాజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి అన్నారు. శనివారం రాజమహేంద్రవరం విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని తూర్పు గోదావరి మరియు కాకినాడ జిల్లాలో గల రెండు సోడా తయారీ యూనిట్లను విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజి మరియు రెవెన్యూ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేసి కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు గ్రామములోని కేశవరం రోడ్డు లో గల రామ్స్ బేవరేజెస్ సోడా తయారీ యూనిట్ను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ నాలుగు స్ట్రాబెర్రీ గోలీ సోడా బాటిళ్ల (ఒక్కొక్కటి 3 లీటర్లు చప్పున)నమూనాలను విశ్లేషణ నిమిత్తం సేకరించడం జరిగిందన్నారు. ఈ సంస్థ ప్యాకర్గా నమోదు కాబడనందున మరియు ఉత్పత్తుల పై స్టాట్యూరీ డిక్లరేషన్లను లేనందున లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు .

కాకినాడ జిల్లా.. పెద్దాపురం మండలం మరియు గ్రామములో సంస్కృతి గోలి సోడా ఎంటర్ప్రైస్ యూనిట్ను తనిఖీ చేయడం జరిగిందని, ఈ తనిఖేలో గోలీ సోడా బాటిళ్లపై బ్యాచ్ నంబర్ మరియు తయారీ తేదీ పేర్కొనబడనందున ఫుడ్ ఇన్స్పెక్టర్ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006 యొక్క u/s 23,26 (1) క్రింద కేసును ఫైల్ చేసి, చట్టం 2006 యొక్క u/s 38 ప్రకారం మెరుగుదల నోటీసును జారీ చేసారుల్ని తెలిపా రు..ఫుడ్ ఇన్స్పెక్టర్ లెమన్ గోలీ సోడా బాటిళ్ల (3 లీటర్లు) నమూనాలను విశ్లేషణ నిమిత్తం సేకరించగా.. లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ వారు సదరు సంస్థ ప్యాకర్గా నమోదు కాబడనందున మరియు ఉత్పత్తుల పై స్టాట్యూరీ డిక్లరేషన్లను లేనందున ఒక్క కేసును మరియు ధృవీకరించని తూకం యంత్రాన్ని కలిగివున్నం దున మరొక కేసు మొత్తం రెండు కేసులు నమోదు చేశారని ఆయన పేర్కొన్నారు . ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అనధికారిక కూల్ డ్రింక్స్, సోడా పరిశ్రమల నడుపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు, నాగ వెంకట రాజు, జగన్నాధరెడ్డి, భార్గవ మహేష్, లక్ష్మీనారాయణ, నవీన్, జీవా, శివ, వీరబాబు, కిషోర్ మరియు ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజి, మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు .

## నవధాన్యాలు సాగుద్వారా భూసారాన్ని పెంచాలి



కొరిశపాడు మే25 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ ద్వారా(ఏపీసిఎన్ ఎఫ్) నవధాన్యాల సాగును ప్రోత్సహించి భూసారాన్ని పెంపొందించవచ్చని బాపట్ల జిల్లాప్రకృతి వ్యవసాయం అడిషనల్ డీపీఎం మోహన్ మరియు జిల్లా లైవ్లీహుడ్ డీపీఎం ఆనంతు లక్ష్మణాచారి తెలిపారు. శనివారం జె మండలం వైస్సార్ క్రాంతి పథం కార్యాలయం లో సీసీ లకు ఐసీఆర్ పి అవగాహనా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఎం లు మాట్లాడుతూ ప్రధాన పంట అయినా వరిసాగుకు ముందు దుక్కిలో జీలగులు, పెసలు, పిలిపెసర జనసములుతోపాటు ఇరవై రకాల పంటలను వేసి వరిసాగుకి ముందు ఈపంటలను దుక్కి తోపాటు దున్ని వేసినట్లయితే అధిక దిగుబడులు వస్తాయని డిపిఎంలు తెలిపారు ఏపీసీన్ఎఫ్ గురించి ప్రతి గ్రామసంఘం(విఓ)లో ఒకఎజెండా పాయింట్ గా చేర్చి ప్రతి ఎస్ హెచ్ జి మహిళలకు తెలపాలన్నారు ఇరవై సెంట్లు భూమిలో ఏటీఎం మోడల్ లో సాగుచేయాలన్నారు. పీఎండి మోడల్ లో నవధాన్యాలు సాగు చేయా లన్నారు. మండలం లో రామకూరు, కోటపాడు ఈ పథకం క్రింద ఎంపిక చేయబడ్డాయి అని డీపీఎం లు తెలిపారు. ప్రతి డ్వాక్రా మహిళా తమ ఇంటి పరిదిలో ఇంటికి అవసరమైన కూరగా యాలను ఈ పద్దతి ద్వారా పడ్డించుచుకోవచ్చని డీపీఎంలుతెలిపారు . కార్యక్రమంలో ఏపిఎం జ్యోతి ప్రసాద్ బాబు అకౌంటెంట్ తానికొండ భాస్కరమ్మ సీసీలు దాసు, సాల్మన్ శ్రీనివాసరావు యూనిట్ ఇన్చార్జి రాజశేఖర్ ఐసిఆర్ పిలు మురకొండ శ్రీనివాసరావు మానం రమేష్ బాబు పాల్గొన్నారు

## బుద్ధుని బోధనలు అజరామరం





గుంటూరు, మే25 (ఆంధ్రపత్రిక): బుద్ధుని బోధనలను స్ఫూర్తిగా తీసుకొని కులమత అసమానతల నిర్మూలనకు యువత నడుం కట్టాలని జన చైతన్య వేదిక అధ్యక్షులు వి లక్ష్మణ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వ్యవసాయ కళాశాల బి వి నాథ్ ఆడిటోరియంలో జరిగిన బుద్ధ జయంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని ఆయన కోరారు. నేడు దేశంలో ఆర్థిక అసమానతలు అధికంగా ఉన్నాయని. జాతీయ ఆదాయం లో 22 శాతాన్ని 1శాతం జనాభ అనుభవిస్తుందని చెప్పారు.ఈ అసమానతల నిర్మూలనకు అందరం కృషి చేయాలని లక్ష్మణరెడ్డి చెప్పారు. కోరికలు తగ్గించుకొని, బుద్ధుడి మార్గాన్ని అందరూ అనుసరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ బుద్ధుని బోధనలు తరతరాలకు మార్గదర్శకాలని చెప్పారు. వాటిని ఆచరించి జీవితంలో రాణించవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు డాక్టర్ అరవింద్ ,పౌర సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ కే విజయ్ కుమార్, విశ్రాంత అధ్యాపకులు జి శాంతారామ్, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు ప్రసంగించారు.. తొలుత బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తిరువీధుల శంకర ప్రసాద్, కోట వెంకటేశ్వర రెడ్డి, కరణం రవీంద్ర, అవుల వెంకటేశ్వర్లు, శంకర రావు, సుభాని పాల్గొన్నారు.

## అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా షేక్ నూరి ఫాతిమా జన్మదిన వేడుకలు



గుంటూరు : మే 25( ఆంధ్రపత్రిక ): గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ తమ పై ప్రేమాభిమానాలు చూపిస్తున్న కాబోయే తూర్పు నియోజకవర్గ శాసన సభ్యురాలు నూరిఫాతిమా జన్మదినం సందర్భంగా ఆమె అభిమానులు 57వ డివిజన్ వైస్సార్సీపీ మైనారిటీ నాయకులు షేక్ నాగుల్ మీరా గుంటూరు తూర్పు వైసీపీ కార్యాలయంలో ప్రత్యేక కేక్ ను కట్ చెసే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పేదలకు చీరలు, దుప్పట్లు, పండ్లు ఇతర నిత్యావసర వస్తువుల పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించేందుకు రానున్న ఎన్నికలలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే గా ఘన విజయం సాధించి రాష్ట్ర మంత్రిగా ఆంధ్రప్రదేశ్ లో చరిత్ర సృష్టించబోతున్న నూరి ఫాతిమా జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషదాయకమని అన్నారు. ఇప్పటివరకు ప్రతి కార్యకర్తకు ప్రతి అభిమానికి అండగా ఉంటూ ఆపదలో ఉన్నవారికి వెను వెంటనే తాను ఉన్నానని భరోసా కల్పిస్తూ ప్రతి సమస్యను వెంట వెంటనే పరిష్కరిస్తూ అందరి అభిమానాలు పొందుతూ ఒక ప్రజా సేవకురాలిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నూరి ఫాతిమా రానున్న రోజుల్లో తూర్పు నియోజకవర్గం ను మరింత అభివృద్ధి పథంలో నడిపించనున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వాకా శ్రీనివాస్ రెడ్డి. దొర్నాల శ్రీకాంత్ రెడ్డి , పల్లపు మహేష్ బాబు, రామిశెట్టి రాంబాబు "పలువురు వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గుమ్మళ్ళదొడ్డి వెంకటేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తులు





గోకవరం, మే 25 ఆంధ్రపత్రిక) : గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి వల్మీక వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి స్వామివారి ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది.

వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తుల గుమ్మళ్ళదొడ్డి చేరుకుని స్వామివారిని మహాలక్ష్మి అమ్మవారిని దర్శించారు.

ఆలయ ధర్మకర్త పులగం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కమిటీ భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చక స్వాముల గోత్రనామ మంత్రోచ్చరణతో భక్తులు స్వామి వారిని దర్శించి పూజించారు. ఈసందర్భంగావిశేష అన్నదాన కార్యక్రమం జరిగింది.

# పురంలో రాష్ట్ర మహిళా చెస్ చాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం




**హిందూపురం, మే 25 ( ఆంధ్రపత్రిక ) :** స్పార్టాన్ చెస్ అకాడమీ వారు ఆర్గనైజర్ గా శ్రీ సత్య సాయి జిల్లా చెస్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వారి సౌజన్యంతో హిందూపురం పట్టణంలోని స్పార్టాన్ చెస్ అకాడమీ వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా చెస్ చాంపియన్షిప్-2024 ఎంపిక పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 45 మంది క్రీడాకారిణులు ఈ పోటీల్లో పాల్గొన్నారని ఇంటర్నేషనల్ ఆర్బిటర్, టోర్నమెంట్ చీఫ్-ఆర్బిటర్ అమ్మినేని ఉదయ్ కుమార్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ బి.యస్. విద్యాసాగర్ హాజరై మొదటి ఎత్తువేసి ప్రారంభించారు. ఈ సందర్భ ంగా బి.యస్. విద్యాసాగర్ మాట్లాడుతూ హిందూపురంలో మొట్టమొదటిసారిగా మహిళా ఛాంపియన్ని పోటీలు నిర్వహించడం అభినం దనీయమని, టోర్నమెంట్ డైరెక్టర్ ఆరిఫుల్లా ఖాన్ ను అభినందించారు. ఈ పోటీల్లో ఎంపికైన టాప్-4 క్రీడాకారిణులను జాతీయ మహిళా చెస్ చాంపిషిప్-2024 ఎంపిక పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తరపున ప్రాతినిత్యం వహిస్తారని ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ నాగార్జున కర్ణాటకమ్ తెలిపారు.

# 1080 కర్ణాటక మద్యం బాటిల్ స్వాధీనం

## ఒకరు అరెస్టు, ఇద్దరు పరార్.





**చెన్నేకొత్తపల్లి మే 25( ఆంధ్రపత్రిక ):** అనాధికారికంగా , అక్రమంగా అనుమతులు లేని కర్ణాటక మద్యాన్ని శనివారం రెండు ద్విచక్రవాహనాలలో ముగ్గురు కలిసి అక్రమంగా తరలిస్తుండగా ఒకరిని అరెస్టు చేసి, వారిద్వారా కర్ణాటక రాష్ట్రానికి చెందిన 12 బాక్సులలో 1080 మద్యం బాటిల్ లను అలాగే 90 ఎమ్. ఎల్ పాకెట్లను స్వాధీనం చేసుకున్నామని చెన్నేకొత్తపల్లి ఎస్.ఐ పి. వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు.వివరాల మేరకు నిన్నటి రాత్రి రాబడిన సమాచారం మేరకు ముష్టికోవెల గ్రామం ఊరి చివరలో మేడాపురం గ్రామానికి చెందిన గంగయ్య, సాకే నరసింహాలు , నరసింహాలు భార్య ముగ్గురు కలిసి రెండు ద్విచక్రవాహనాలలో అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తీసుకోని వస్తుండగా గంగయ్య ను అరెస్టు చేసి, రెండు ద్విచక్రవాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసి ఈ రోజు గంగయ్య ని రిమాండ్ కి పంపడం జరిగిందని, అలాగే సాకే నరసింహులు అతని భార్య ఇద్దరు పరారిలో ఉన్నారు అని పాత్రికేయులకు తెలియ చేశారు.

# చెన్నేకొత్తపల్లి గ్రంధాలయంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్




**చెన్నేకొత్తపల్లి మే 25 (ఆంధ్రపత్రిక ):** మండల కేంద్రమైన చెన్నే కొత్తపల్లి లోని గ్రంథాలయంలో మూడవ రోజు శనివారంనాడు కూడా గ్రంథాలయ అధికారి జి. కృష్ణయ్య ఆధ్వర్యంలోసమ్మర్ క్యాంప్ జరిగినది. ఈ సమ్మర్ క్యాంపు లో హాజరైన 15 మంది విద్యార్థిని విద్యార్థులకు, కథలు చదివించడం, కథలు చెప్పించడం, చెస్, క్యారమ్ బోర్డు నేర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు యం. గంగారెడ్డి, మాట్లాడుతు విద్యార్థిని విద్యార్థులు తల్లి తండ్రులు కూడ తమ పిల్లల్ని ఈ సమ్మర్ క్యాంప్ కు పంప వలేనని కోరు చున్నాము.ఈ కార్య క్రమంలో విద్యార్థులు పాఠకులు గ్రంథాలయ సిబ్బంది నానిస్వామి పాల్గొన్నారు.

# నివాళులర్పించిన చెన్నకేశవరెడ్డి



**పామిడి,మే 25 (ఆంధ్రపత్రిక ):** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో నివాసముతున్నటువంటి రామ్మూర్తి అనారోగ్యంతో మర ణించిన తెలుసుకున్న.గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరి మల చెన్నకేశవరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు అన ంతరం చెన్నకేశవరెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ గత 30 సంవ త్సరాల నుండి రామ్మూర్తి మాకు ఎన్నో సలహాలు సూచనలు ఇచ్చా రు మేము రామ్మూర్తి లేడనే మాట వినగానే జర్నించు కోలేక పోయామని ఈ కార్యక్రమంలో. మహేశ్వర్ రెడ్డి. బబ్లు. సతీష్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నాటు సారా స్వాధీనం..

## వ్యక్తి అరెస్టు రిమాండ్..

**సోమల ,మే 25 (ఆంధ్రపత్రిక ):** సోమల మండలం లోని వల్లి గట్ల పంచాయతీ అగ్రహారం వడ్డి పల్లి కి చెందిన వెంకటరమణ( 63 )ను రాబడిన సమాచారం మేరకు సారా అమ్ము తుండగా మమ్ము ఇ-లను చూసి పారిపవడానికి ప్రయత్నం చేశారు.అతన్ని వెంబడించి అతని వద్ద ఉన్న 3 లీ. ల సారాను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్.ఐ.నరసింహు హులు పోలీసులు తెలిపారు.

## 27 నుండి 29వ తేదీ వరకు

# శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక వసంతోత్సవాలు

**తిరుపతి, మే 25 ( ఆంధ్రపత్రిక ) :** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక వసంతోత్సవాలు ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు ఘనంగా జరుగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 8.30 గంటలకు ఉత్సవర్లు ఆలయం నుండి వసంత మండపానికి వేంచేపు చేస్తారు. తొలి రెండు రోజులు శ్రీవారు ఉభయనాంచారులతో కలిసి వసంతోత్సవంలో పాల్గొం టారు. చివరి రోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి, సీతాలక్ష్మణ హనుమాన్ సమేత శ్రీరామచంద్రమూర్తి, రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామివార్ల ఉత్సవమూర్తులను వసంత మండపానికి వేంచేపుగా తీసుకొచ్చి వేదపండితులు శాస్త్రోక్తంగా ఆస్థానం నిర్వహిస్తారు.

వసంత రుతువులో లభించే పుష్పాలు, ఫలాలను సమర్పించి స్వామివారి దివ్యానుగ్రహం పొందడమే ఈ వసంతోత్సవం అంతరార్థం. కాగా, రెండో రోజు 28వ తేదీ సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. ప్రతిరోజూ మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు ఊంజలసేవ, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వీధి ఉత్సవం నిర్వహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) ఒక రోజుకు రూ.516 చెల్లించి ఈ వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు :** వసంతోత్సవాల సందర్భంగా ఈ నె 27 నుండి 29వ తేదీ వరకు కల్యాణోత్సవం, 28న స్వర్ణపుష్పార్చన, 29న అష్టోత్తర శతకలశాభిషేకం ఆర్జితసేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# మొక్కుబడింగా సాగిన మండల సమావేశం




**ఆత్మకూరు ,మే 25 ( ఆంధ్రపత్రిక ) :** స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సాధారణ మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ గంగవరపు లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూస్ ఏఈ రవితేజ మాట్లాడుతూ పంచా యతీలలో ఎన్నికల కోడ్ వల్ల ఆగిపోయిన జలజీవన్ మిషన్ పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే ఎంపీ లాండ్స్ క్రింద 17పనులుమంజూరుకాగా 12 పనులు పూర్తయ్యా యని, 3 పనులు జరుగుతుండగా, రెండు పనులు ఆగిపోయా యని తెలియజేశారు. ఎనిమిది పనులకు జడ్పీ నిధులు మంజూ రు కాగా కోడ్ తర్వాత అన్ని పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నా రు. వైయస్సార్ సుజల పథకం కింద వాటర్ ట్యాంకులను ఎప్పుడు సిద్ధం చేస్తారని ఏపీ కుంట ఎంపీటీసీ హజరత్ రెడ్డి అడుగగా ఐదేళ్ల వరకు కాంట్రాక్టర్ పరిధిలో ఉంటాయని, కాంట్రాక్టర్ కు నోటీసులు కూడా పంపామని, గుత్తేదారు అందు బాటులో లేరని పై అధికారులకు తెలియజేశామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవితేజ తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుండి ప్రారంభం అవుతుందని ఏపీవో వెంకటనారాయణ అన్నారు. మండలంలో మూడు పంచా యతీల్లో పనులు ఆలస్యం అయ్యాయని స్థానిక ప్రజా ప్రతినిధులు సహకరిస్తే పనులు మొదలు పెడతామని తెలి యజేశారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకురూ300లు ప్రభు త్వం పెంచిందని, నాలుగు గంటలు పని చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. కూలీలు పని ప్రదేశంలో ఆరు గంటలకు ఒక ఫోటో, 10 గంటలకు మరో ఫోటో పంపితేనే కూలీలకు నగదు జమవుతుందన్నారు. ఐదు ఎకరాల లోపు రైతులు త్రవ్విం చుకోవడం వల్ల వర్షపు నీరు గుంటలో చేరి భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. సన్న చిన్న కారు రైతులకు నిమ్మ,మామిడి సపోటా, మొక్కలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టి ఇళ్ళు కట్టుకునే వారికి మస్టర్లు ఇచ్చి వారి ఖాతాల్లో నగదు జమ చేస్తామనితెలిపారు. మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.మండల వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ మండల ప్రజలకు విస్తృతంగా వైద్య సేవ అందిస్తున్నామని తెలియజేశారు.అలాగే ఫ్యామిలీ పీజీషన్ మండల వ్యాప్తంగా విజయవంతంగా జరుగు తుందన్నారు. పిసిజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రతి బుధవారం నిర్వహిస్తున్నామని, ముందుగాస్థానిక ప్రజాప్రతినిధులు వ్యాక్సినే షన్ వేయించుకొని,మీ సహకారంతో అందరూ వేసుకునేందుకు సహకరించాలని కోరారు. కౌంటింగ్ కు ముందు తర్వాత శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా మండల ప్రజలు సహకరించాలని ఎస్సై విశ్వనాథ్ రెడ్డి కోరారు. జూన్ 6వరకు 30పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. మండలంలోని పంచాయతీలలో ఎటువంటి కార్యక్రమాలుచేపట్టడానికి అనుమ తులు లేవన్నారు.67,565, జాతీయ రహదారుల పై రోడ్డు ప్రమాదాలు ఎక్కువయ్యాయని, రహదారి వెంట ఉన్న గ్రామాల లోని గేదెల యజమానులు తమ గేదెలనువిచ్చలవిడిగారోడ్లపైకి వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పలు గ్రామాల్లో గేదెల యజమానులకు అవగాహన కల్పించా మని పేర్కొన్నారు. గేదెలకు రేడియం స్టిక్కరింగ్ వేయుటకు స్థానిక ప్రజా ప్రతినిధులు సహకారం చాలా అవసరమన్నారు. మండల సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులు, కొందరు ప్రజాప్రతినిధులు గైర్హాజరయ్యారు. ఈ సమావేశానికి భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, వైస్ ఎంపీపీ కుంట సుశీలమ్మ,రమణమ్మ , మండల విద్యాశాఖ అధికారి 2 ధనలక్ష్మి,, వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ హౌసింగ్ ఏఈ పలు శాఖల అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

మఱ్రిపాడు... స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సాధారణ మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ గంగవరపు లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూస్ ఏఈ రవితేజ మాట్లాడుతూ పంచాయతీలలో ఎన్నికల కోడ్ వల్ల ఆగిపోయిన జలజీవన్ మిషన్ పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే ఎంపీ లాండ్స్ క్రింద 17పనులుమంజూరుకాగా 12 పనులు పూర్తయ్యాయని, 3 పనులు జరుగుతుండగా, రెండు పనులు ఆగిపోయాయని తెలియజేశారు. ఎనిమిది పనులకు జడ్పీ నిధులు మంజూరు కాగా కోడ్ తర్వాత అన్ని పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వైయస్సార్ సుజల పథకం కింద వాటర్ ట్యాంకులను ఎప్పుడు సిద్ధం చేస్తారని ఏపీ కుంట ఎంపీటీసీ హజరత్ రెడ్డి అడుగగా ఐదేళ్ల వరకు కాంట్రాక్టర్ పరిధిలో ఉంటాయని, కాంట్రాక్టర్ కు నోటీసులు కూడా పంపామని, గుత్తేదారు అందుబాటులో లేరని పై అధికారులకు తెలియజేశామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవితేజ తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుండి ప్రారంభం అవుతుందని ఏపీవో వెంకటనారాయణ అన్నారు. మండలంలో మూడు పంచాయతీల్లో పనులు ఆలస్యం అయ్యాయని స్థానిక ప్రజా ప్రతినిధులు సహకరిస్తే పనులు మొదలు పెడతామని తెలియజేశారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకురూ300లు ప్రభుత్వం పెంచిందని, నాలుగు గంటలు పని చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. కూలీలు పని ప్రదేశంలో ఆరు గంటలకు ఒక ఫోటో, 10 గంటలకు మరో ఫోటో పంపితేనే కూలీలకు నగదు జమవుతుందన్నారు. ఐదు ఎకరాల లోపు రైతులు త్రవ్వించుకోవడం వల్ల వర్షపు నీరు గుంటలో చేరి భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. సన్న చిన్న కారు రైతులకు నిమ్మ,మామిడి సపోటా, మొక్కలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టి ఇళ్ళు కట్టుకునే వారికి మస్టర్లు ఇచ్చి వారి ఖాతాల్లో నగదు జమ చేస్తామనితెలిపారు. మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.మండల వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ మండల ప్రజలకు విస్తృతంగా వైద్య సేవ అందిస్తున్నామని తెలియజేశారు.అలాగే ఫ్యామిలీ పీజీషన్ మండల వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతుందన్నారు. పిసిజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రతి బుధవారం నిర్వహిస్తున్నామని, ముందుగాస్థానిక ప్రజాప్రతినిధులువ్యాక్సినేషన్ వేయించుకొని,మీ సహకారంతో అందరూ వేసుకునేందుకు సహకరించాలని కోరారు. కౌంటింగ్ కు ముందు తర్వాత శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా మండల ప్రజలు సహకరించాలని ఎస్సై విశ్వనాథ్ రెడ్డి కోరారు. జూన్ 6వరకు 30పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. మండలంలోని పంచాయతీలలో ఎటువంటి కార్యక్రమాలుచేపట్టడానికి అనుమతులు లేవన్నారు.67,565, జాతీయ రహదారుల పై రోడ్డు ప్రమాదాలు ఎక్కువయ్యాయని, రహదారి వెంట ఉన్న గ్రామాలలోని గేదెల యజమానులు తమ గేదెలనువిచ్చలవిడిగారోడ్లపైకి వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పలు గ్రామాల్లో గేదెల యజమానులకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. గేదెలకు రేడియం స్టిక్కరింగ్ వేయుటకు స్థానిక ప్రజా ప్రతినిధులు సహకారం చాలా అవసరమన్నారు.మండల సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులు, కొందరు ప్రజాప్రతినిధులు గైర్హాజరయ్యారు. ఈ సమావేశానికి భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, వైస్ ఎంపీపీ కుంట సుశీలమ్మ,రమణమ్మ , మండల విద్యాశాఖ అధికారి 2 ధనలక్ష్మి,, వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ హౌసింగ్ ఏఈ పలు శాఖల అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టండి

## వాకర్స్ కూర్చునేందుకు బెంచులు ఏర్పాటు చేయండి: కమిషనర్ అదితి సింగ్




**తిరుపతి, మే 25 ( ఆంధ్రపత్రిక ) :** నగరంలో పారిశుద్ధ్య పను లు మరింత మెరుగ్గా చేపట్టాలని, గొల్లవాణిగుంట వాకింగ్ ట్రాక్ పక్కన కూర్చునేందుకు బల్లలు ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ ఆరోగ్య, పారిశుద్ధ్య విభాగపు సిబ్బందిని ఆదేశించారు. శనివారం తెల్లవారజామున నుండి నగరంలో లీలా మహల్ కూడలి, ఇందిరా ప్రియదర్శిని కూరగా యల మార్కెట్, బాలాజీ కాలనీ, బేరి వీధి, కర్నాల వీధి, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలి ంచారు. అనంతరం ఆటోనగర్ సమీపంలోని గొల్లవాని గుంట బండ్ అభి వృద్ధి పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరం లో పారి శుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని అన్నారు. అలాగే మురుగునీటి కాలువల్లో చెత్త చెదారం నిలవకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. రోజు వాహనాలు ఇంటికి వెళుతున్నా కొంతమంది గోతాల్లో చెత్త వేసి వీధుల్లో వేస్తున్నారని సిబ్బంది తెలిపారు. రోడ్లపైనే, కాలువల్లో చెత్త వేసే వారిని గుర్తించి అపరాధ రుసుము విధించాలని అన్నారు. మార్కెట్లో ఎక్కడపడితే అక్కడ చెత్త ఉందని, ప్రతి రోజూ బాగా శుభ్రం చేయాలని అన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రజలకు మరింత అవగా హన కల్పించాలని అన్నారు. ఇంజినీరింగ్, పారిశుద్ధ్య సిబ్బంది ఒక అవగాహనతో పనిచేసి ఎక్కడా కాలువల్లో చెత్త నిలవకుండా శుభ్రం చేయాలని అన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ , శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య, సుమతీ, మేస్త్రీలు తదితరులు ఉన్నారు.

అనంతరం ఆటోనగర్ సమీపంలోని గొల్లవానిగుంటలో ఉన్న స్టేడియం, బండ్ అభివృద్ధి పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్టేడియం లో ఇంకా పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే బండ్ పైన ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, పౌంటెన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. నడక కోసం వచ్చే వారు కొంతసేపు కూర్చునేందుకు వీలుగా అక్కడక్కడా బెంచీలు ఏర్పా టు ఏర్పాటు చేయాలని అన్నారు.

కమిషనర్ వెంట సూపరి ంటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖ ర్, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, అనిల్, కాంట్రాక్టర్ సంతోష్ తదితరులు ఉన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

## రూరల్ సీఐ విజయభాస్కర్



**నందికొట్కూర్ మే 25 (ఆంధ్రపత్రిక):** అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన తప్పవని నందికొ ట్కూరు రూరల్ సీఐ విజయభాస్కర్ హెచ్చరించారు, శనివారం మండల పరిధిలోని శాతనకోట గ్రామంలోని తుంగభద్ర నది తీరాన పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు, ఈ దాడుల్లో ఇసుకతో నిండి ఉన్న రెండు టిప్పర్లు, జెసిబి ని స్వాధీనం చేసుకొని ఐదు మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు, జిల్లా ఎస్పీరఘువీరారెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి, సూచనలతో దాడులు నిర్వహించామన్నారు,, ఈ సందర్భంగా ఇసుకతో నిండి ఉన్న రెండు టిప్పర్లు, ఇసుకను లోడు చేస్తున్న ఒక జెసిబి ని స్వాధీనం చేసుకొని, టిప్పర్ల డైవర్లను వాటి ఓనర్లు, జెసిబి డ్రైవర్ ఓనర్లను, వీరికి సహకరించిన మరో ఇద్దరు మొత్తం ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి వాటిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# అచ్చ తెలుగు పదం అన్నమయ్య సొంతం

## ఆచార్య రాణి సదాశివమూర్తి



**తిరుపతి, మే 25 ( ఆంధ్రపత్రిక ) :** శ్రీ తాళ్లపాక అన్నమయ్య ఆనాడు జనబాహుళ్యంలో ఉన్న అచ్చ తెలుగు పదాలతో తిరుమల శ్రీవారిపై వేలాది సంకీర్తనలు రచించారని ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి పేర్కొన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 616వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళా మందిరంలో నిర్వహిస్తున్న సాహితీ సదస్సులు శనివారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహిం చిన ఆచార్య రాణి సదాశివమూర్తి "అన్నమయ్య - పద సౌందర్యం " అనే అంశంపై ఉపన్యసించారు. ఆనాడు పండితుల భాషగా ఉన్న సంస్కృతాంధ్ర పదాలను కాకుండా, సాధారణ జనం మాట్లాడే భాషతో, రాయలసీమలోని మాండలికాలతో కీర్తనలు రచించినట్టు చెప్పారు. దీన్ని బట్టి అన్నమయ్యను వ్యవహారిక భాషోద్యమానికి ఆద్యుడని భావించవచ్చన్నారు. అన్నమాచార్యులు తెలుగు పద సాహిత్యానికి ఆద్యుడని, ఆయన పద సంపదను భావితరాలకు అందించాలన్నారు. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ దక్షిణామూర్తి "అన్నమయ్య - సంస్కృత కీర్తనలు" అనే అంశంపై ప్రసంగిస్తూ, అన్నమయ్య అలతి అలతి పదాలతో దాదాపు 90 సంకీర్తనలను సంస్కృతంలో రచించినట్టు చెప్పారు. సంస్కృత కవులకు తెలుగు భాష రాకపోయినా పరవాలేదని, తెలుగు కవులకు మాత్రం తప్పకుండా సంస్కృతం తెలిసి ఉండాలన్నారు. అన్నమయ్య పద ప్రయోగ నిపుణత అనితర సాధ్యమన్నారు. సరళమైన సంస్కృతంలో తెలుగు వారికి సైతం అర్థమయ్యేలా అన్నమయ్య సంకీర్తనలు రచించారని తెలిపారు. తిరుపతికి చెందిన ప్రసిద్ధ సాహితీవేత్త శ్రీదేవి "అన్నమయ్య - సూక్తి వైభవం" అనే అంశంపై మాట్లాడుతూ, ధర్మం, నీతి, సత్య సన్నిహితమైన వస్తువు ను తత్వపరంగా ఉపదేశిం చినప్పుడు సూక్తి అవుతుందన్నారు. సాహిత్యంలో 23 రకాల సూక్తులు ఉన్నట్లు, జీవిత అనుభవాన్ని ఒక వాక్యము, శ్లోకము, పద్యము, కీర్తనల రూపంలో చెప్పినప్పుడు మనుషులకు చేరువవుతుందని తెలిపారు. అన్నమయ్య సాహిత్యంలో నైతిక, భక్తి, సంస్కరణ పరమైన ఎన్నో సూక్తులు ఉన్నట్లు ఆమె వివరించారు. అంతకుముందు ఉదయం 9 గంటలకు తిరుపతికి చెంది న చంద్రశేఖర్ బృందం హరికథ గానం చేశారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు విశాఖ పట్నంకు చెందిన సుధారాణి బృందం గాత్ర సంగీత సభ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ విభీషణ శర్మ, ఉప సంపాదకులు డాక్టర్ నరసింహాచార్యులు, ప్రోగ్రాం అసిస్టెంట్ కోకిల, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## సొగసు చూడతరమా... పులకించిన అన్నమాచార్య కళామందిరం

**తిరుపతి, మే 25 ( ఆంధ్రపత్రిక ) :** శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 616వ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం జరిగిన సంగీత కార్యక్రమంతో తిరుపతిలోని అన్నమాచార్య కళామ ందిరం పులకించింది.

ఈ సందర్భంగా విశాఖపట్నంకు చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీమతి మండ సుధారాణి బృందం " శ్రీమన్నారాయణ....., ఆనంద సాగరం మీద నీ దేహం...., దేవ దేవం భజే దివ్య ప్రభావం..." వంటి అన్నమయ్య సంకీర్తనలను సుమధురంగా ఆలపించినారు. అన్నమయ్య సంకీర్తనాలాపనతో పురప్రజలు తన్మయత్వం చెందారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ విభీషణ శర్మ, విజిఓ బాలిరెడ్డి, ప్రోగ్రాం అసిస్టెంట్ కోకిల తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన 6వ దశ ఎన్నికలు..

(మొదటిపేజీ తరువాయి)

సమస్యాత్మకప్రాంతాల్లో మాత్రం సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. సామాన్య ప్రజలతో పాటు పలువురు ప్రముఖులు సైతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఓ పోలింగ్ కేంద్రంలో దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ఆయన భార్య సుదేశ్ క్యూలైన్‌లో నిల్చుని ఓటు వేశారు. కేంద్ర విదే శాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారం భమైన వెంటనే ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన తొలి పురుషుడు ఈయనే కావడంతో అధికా రులు సర్టిఫికేట్ ఇచ్చారు. ఆ విషయాన్ని ఆయన ఎక్స్‌లో పంచు కుంటూ తన సర్టిఫికెట్ చూపించారు. తూర్పు ఢిల్లీ ఎంపీ, మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్, బిజెపి లోక్‌సభ అభ్యర్థి బన్సూరీ స్వరాజ్, ఆమె తండ్రి కౌశల్ స్వరాజ్, కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ దంపతులు, పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్ కుటుంబం, ఢిల్లీ మంత్రులు సౌరభ్ భరద్వాజ్, ఆతిశీ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ, మాజీ సీఈసీ సుశీల్ చంద్ర తదితరులు తొలి గంటల్లో ఓటేశారు. అదేవిధంగా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా ఓటు వేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ప్రియాంక గాంధీ, ప్రియాంక పిల్లలు రైహాన్ రాజీవ్ వాద్రా, మిరయా వాద్రా, ఢిల్లీ మంత్రులు అతిశీ, సౌరభ్ భరద్వాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ ఢిల్లీలో ఓటు వేశారు. జార్ఖండ్ రాజధాని రాంచీలో తెలంగాణ ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జార్ఖండ్‌లోని 4 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. ఆరో విడతలో 6 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని 58 నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగింది. ఆరో విడతలో ఉదయం 9గం. వరకు 10.82 శాతం పోలింగ్ నమోదై నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఇప్పటికే ఐదు విడతల పోలింగ్ ముగిసిపోగా ఇప్పుడు ఆరో విడత పోలింగ్ జరు గుతోంది. జూన్ 1న జరిగే చివరి విడతతో లోక్‌సభ ఎన్నికల పోలిం గ్ పక్రియ ముగియనుంది. జూన్ 4న ఒకేసారి ఓట్లను లెక్కించి ఫలితాలు విడుదల చేయనున్నారు. ఆరో విడత పోలింగ్ జరగనున్న రాష్ట్రాల జాబితాలో బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాలు ఉన్నాయి. బీహార్‌లో 8, హర్యానాలో 10, జమ్ముకశ్మీర్‌లో1, జార్ఖండ్‌లో4, ఢిల్లీలో7, ఒడిశాలో 6, యూపీలో 14, బెంగాల్లో 8 స్థానాల్లో పోలింగ్ జరిగింది. ఢిల్లీలో 7 లోక్‌సభ స్థానాలకు ఆరో విడత ఎన్నికల్లోనే పోలింగ్ జరగింది. లిక్కర్ స్కామ్ కేసు, స్వాతి మాలివాల్‌పై దాడి లాంటి పరిణామాలు అక్కడి రాజకీయాలను వేడెక్కించాయి. దాంతో ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంది.

# కేంద్రానికి చంద్రబాబు విజ్ఞప్తి

**అమరావతి, మే 25 (ఆంధ్రపత్రిక):**కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువతను కాపాడాలని టీడీపీ అధినేత చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మానవ అక్రమ రవాణాకు ఏపీ కేంద్రంగా మారడం ఆందోళనకరమని ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. 150మందిని స్వదేశానికి తీసుకొచ్చేలా సహాయపడాలని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాల పేరుతో రాష్ట్ర యువతను అక్రమంగా కాంబోడియా తరలించి సైబర్ నేరాల ఉచ్చులోకి నెట్టారన్నారు. యువతను నాశనం చేస్తున్న నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యువత ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాకపోవడంతో నిరాశలో కూరుకుపోతున్నారు. ఇదే అదునుగా మంచి జీతం, విదేశాల్లో ఉద్యోగాలంటూ కొంతమంది మోసాలకు పాల్పడుతున్నారు. ఇదే తరహాలో కాంబోడియా సైబర్ నేరగాళ్ల వలకు దేశ యువత చిక్కారు. సుమారు 5వేల మంది యువత వారి చేతిలో చిక్కినట్లు తెలుస్తోంది. అందులో 150మంది తెలుగు యువత ఉన్నారు. నిరుద్యోగులను కాంబోడియా తీసుకువెళ్లిన ఏజెంట్లు వారిని సైబర్ నేరగాళ్లకు అప్పగించారు. వారిని బందీలుగా చేసుకుని చిత్రహింసలకు గురిచేస్తూ వారితో సైబర్ నేరాలు చేయిస్తున్నారు. నేరాలకు పాల్పడకపోతే ఆహారం, మంచి నీళ్లు ఇవ్వకుండా చీకటి గదిలో బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. త్వరితగతిన చర్యలు చేపట్టి బాధితులను త్వరగా స్వదేశానికి తరలించాలని ఎక్స్ వేదికగా చంద్రబాబు కేంద్రాన్ని కోరారు.

# దారుణం

(మొదటిపేజీ తరువాయి)

మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 17మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో చిన్నారులు ఉన్నట్లు సమాచారం. ఇంకా పలువురు మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ స్పందించారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులంతా తక్షణమే ఘటనా స్థలికి చేరుకొని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం ఎక్స్ పోస్టు చేశారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపిన తర్వాత ప్రమాదానికి గల కారణాలు వెల్లడిస్తామని రాజ్‌కోట్ పోలీస్ కమిషనర్ రాజు భార్గవ్ తెలిపారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. రాజ్‌కోట్ అగ్ని ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, బాధిత కుటుంబాలను అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్తో ఫోన్లో మాట్లాడి.. అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు.

## వైద్యశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు

**ఆగిరిపల్లి, మే 25 (ఆంధ్రపత్రిక):**ఆగిరిపల్లి గ్రామంలో ప్రభుత్వ హోమియో వైద్యశాల దాతల సహకారంతో రోజురోజుకు అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఆగిరిపల్లిలో ప్రముఖ వ్యాపారస్తుడు "పంచాయితీ వార్డు మెంబర్"అయిన యండూరు ప్రణీత్ ఆయన ధర్మపత్ని అలేఖ్య వారి కుమారుడు షణ్ముఖ విరాజ్ కృష్ణ తన తాత ఎండూరు రామకృష్ణ జగన్ మోహన్ రావు మూడవ వర్ధంతి ("ఈనెల 26") సందర్భంగా ఆగిరిపల్లిలోని హోమియో వైద్యశాల అభివృద్ధికి తన వంతుగా షుమారు 75 వేల రూపాయలు విలువగల షెడ్డును నిర్మించారని హోమియో వైద్యురాలు డి రజిత తెలిపారు. ఈ వైద్యశాల ప్రాంగణంలో ప్రతిరోజు ఉదయం 7 గంటలకు సాయంత్రం ఐదు గంటలకు మగవారికి ఆడవారికి వేరువేరుగా యోగ తరగతులు నిర్వహించుటకు అనుకూలమని ఇంకను షెడ్డు కింద టైల్స్ వేయుటకు కొంత ధనము అవసరమని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి హోమియో వైద్యశాలకు అభివృద్ధికి సహకరించవలసిందిగా వైద్యురాలు డాక్టర్ డి.రజిత కోరారు.

## నేడు ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్

**విజయవాడ,మే 25(ఆంధ్రపత్రిక):** రెండు నెలల పాటు అభిమానులను అలరించిన ఐపీఎల్ 17వ సీజన్ తుది దశకు చేరుకుంది. ఆదివారం టైటిల్ పోరులో కోల్‌కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. క్వాలిఫయర్-2కు ఆతిథ్యం ఇచ్చిన చెపాక్ స్టేడియంలోనే ఫైనల్ మ్యాచ్ జరగనుంది. రాత్రి 7.30 గంటలకు ప్రారంభం కానుంది.

## తప్పుచేస్తే శిక్ష తప్పదు

(మొదటిపేజీ తరువాయి)

హత్యలు సర్వసాధారణమే. కొన్ని రాష్ట్రాల సీఎంలు బిహారీలను దుర్భాషలాడుతుంటే ఆర్జేడీ మాత్రం నోరు మెదపదు. వారి ఆత్మగౌరవాన్నీ పట్టించుకోదు. ప్రస్తుత ఎల్ఈడీ బల్బుల యుగంలోనూ లాంతరుతో తిరుగుతూ.. రాష్ట్రం మొత్తాన్ని చీకట్లో ఉంచి, కేవలం తన ఇంటిని మాత్రమే వెలిగిస్తోందని లాలూ గుర్తును పోలుస్తూ ఎద్దేవా చేశారు. భూములు తీసుకుని ఉద్యోగాలు ఇచ్చినవారు జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే. అవినీతిపరులంతా కటకటాల వెనక్కి వెళ్లాల్సిందే అని ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఎస్సీలు, వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను కాజేసేందుకు 'ఇండియా' కూటమి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటానని మోదీ తెలిపారు. శక్తిమంతమైన భారత్‌కు ప్రపంచవేదికపై సరైన న్యాయం చేయగల ప్రధాని అవసరం. కానీ, ఈ పదవి విషయంలో విపక్ష కూటమి.. కుర్చీలాట ఆడాలనే ఉద్దేశంతో ఉంది. కాంగ్రెస్, ఆర్జేడీ, ఎన్సీపీ, సమాజ్‌వాదీ తదితర కుటుంబ పార్టీలకు చెందినవారు ప్రధానిగా కొద్దికాలం పాటు కొనసాగాలని చూస్తున్నారని విమర్శించారు.

## ప్రజల అవసరాలను బీజేపీ పట్టించుకోదు

**న్యూఢిల్లీ,మే25(ఆంధ్రపత్రిక):**దేశంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం పెద్ద సమస్యలుగా ఉన్నాయని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ గెలుస్తుందని అన్నారు. పరిస్థితులు ఇండియా కూటమికి అనుకూలంగా ఉన్నాయన్నారు. శనివారం ఉదయం ప్రియాంక గాంధీ కుటుంబ సభ్యులతో కలసి తన ఓటును వినియోగించుకున్నప్పుడు ఈ విషయాలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఆమ్ ఆద్మీ పార్టీకి, అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ వారు కాంగ్రెస్‌కు ఓటేయడంపై మాట్లాడుతూ మా మధ్య భేదాలను మేము పక్కన పెట్టేశాం. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు ఒకొరికొకరం సహకరిస్తూ ఓటేకుంటున్నాం. అందుకు నేను గర్విస్తున్నాను అన్నారు. బిజెపి నాయకులు ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య తప్ప అన్ని విషయాలపై మాట్లాడుతున్నారు. దీనికి ప్రజలు విసిగిపోయారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. ప్రియాంక గాంధీతో పాటు ఆమె భర్త రాబర్ట్ వాద్రా, వారి కూతురు మిరయా వాద్రా, కుమారుడు రైహాన్ వాద్రా కూడా తమ ఓటు వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు వినియోగించుకుంటున్న మిరయా వాద్రా. ప్రజలు ముందుకొచ్చి ఓటేయాలన్నది నా సందేశం అని ప్రియాంకగాంధీ అన్నారు.

## ఆఫ్ నేత కేజ్రీవాల్ ఘాటు సమాధానం

**న్యూఢిల్లీ, మే 25 :** భారతదేశ సార్వత్రిక ఎన్నికలు, దేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చిన పాకిస్థాన్ ఎంపీకి దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. మా వ్యవహారాల్లో తల దూర్చకుండా.. మీ దేశం సంగతి మీరు చూసుకోండి అంటూ ఘాటుగా బదులిచ్చారు. మీ మద్దతు ఏం అక్కర్లేదంటూ హితవు పలికారు. సార్వత్రిక ఎన్నికల ఆరోవిడతలో భాగంగా అరవింద్ కేజీవ్రాల్, తన కుటుంబసభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం సంబంధిత చిత్రాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ పోస్టను పాకిస్థాన్ మాజీ మంత్రి, ఎంపీ చౌధరి ఫహద్ హుస్సేన్ రీపోస్ట్ చేస్తూ.. ద్వేషం, అతివాద భావజాలంపై శాంతి, సామరస్యం విజయం సాధించాలని కామెంట్ పెట్టారు. దానికి ఇండియా ఎలక్షన్స్ అనే హ్యాష్ ట్యాగ్ జత చేశారు. దీనిపై అరవింద్ కేజీవ్రాల్ వెంటనే స్పందించారు. చౌధరి సాహిబ్.. మా దేశ సమస్యలను నేను, నా దేశ ప్రజలు పరిష్కరించుకోగలం. ఈ విషయంలో మీ సలహాలేం మాకు అక్కర్లేదు. అసలే మీ దేశం పరిస్థితి అంతంతమాత్రంగా ఉంది. ముందు దాని సంగతి చూడండి. భారత్‌లో ఎన్నికలు అనేవి మా అంతర్గత వ్యవహారం. ప్రపంచం పైకి ఉగ్రవాదాన్ని ఎగదోసే మీలాంటి వారి జోక్యాన్ని మా దేశం ఏమాత్రం సహించదు అంటూ అరవింద్ కేజీవ్రాల్ పోస్ట్ చేశారు. లోక్‌సభ ఎన్నికల ఆరో విడతలో భాగంగా దిల్లీలోని మొత్తం 7 స్థానాలకు శనివారం పోలింగ్ జరుగుతోంది. పొత్తులో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 4, కాంగ్రెస్ 3 సీట్లలో అభ్యర్థులను బరిలో దింపాయి. దిల్లీ సహా ఆరు రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ స్థానాలకు శనివారం ఓటింగ్ జరిగింది. ఇకపోతే దేశ వ్యాప్తంగా పెరుగుతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, నియంతృత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశానని ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ అన్నారు.

## ఇసి వెబ్‌సైట్‌లో పోలింగ్ శాతం వివరాలు

**ఈసికి ఆదేవాలపై ఎడిఆర్ అభ్యర్థనను తిరస్కరించిన సుప్రీం**



**న్యూఢిల్లీ,మే 25 :** లోక్‌సభ ఎన్నికల తొలి అయిదు దశలకు సంబంధించి నమోదైన ఓట్ల వివరాలను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నియోజకవర్గాల వారీగా మొత్తం ఓట్లు, పోలైన ఓట్ల గణాంకాలను తన వెబ్‌సైట్‌లో వెల్లడించింది. దేశంలో ఎన్నికల పక్రియ కు హాని కలిగించేలా ఒక క్రమపద్ధతిలో తప్పుడు కథనాల వ్యాప్తి, దుర్మార్గపు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈసందర్భంగా ఆరోపించింది. పోలైన ఓట్ల సంఖ్యలో మార్పులు చేయడం అసాధ్యమని మరోసారి స్పష్టంచేసింది. ఓటింగ్ పూర్తయిన 48 గంటల్లోగా ప్రతీ పోలింగ్ కేంద్రం వారీగా ఓటింగ్ శాతాలను ఈసీ వెబ్‌సైట్‌లో ఉంచాలని అభ్యర్థిస్తూ 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్)' సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పటికే అయిదు దశల పోలింగ్ ముగిసి.. మరో రెండు దశలు మాత్రమే మిగిలిఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో దీనిపై ఈసీకి ఆదేశాలు జారీ చేయలేమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసిన వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రతీ పార్లమెంటు నియోజకవర్గంలో ఓటు హక్కును వినియోగించుకున్నవారి కచ్చితమైన సంఖ్యను వెల్లడించేందుకు 'ఓటర్ టర్నవుట్' డేటా ఫార్మాట్‌ను మరింత విస్తరించాలని నిర్ణయించినట్లు ఈసీ తెలిపింది. మొత్తం ఓటర్ల సంఖ్య, నమోదైన పోలింగ్ శాతం ద్వారా ఎంతమంది ఓటేశారనేది తెలుసు కోవచ్చని పేర్కొంది. ఈ రెండు వివరాలు ఇప్పటికే ప్రజల వద్ద అందుబాటులో ఉన్నాయని గుర్తు చేసింది. పోలింగ్ శాతాన్ని విడుదల చేస్తున్న ఈసీ.. నమోదైన ఓట్ల సంఖ్యనూ వెల్లడించాలని డిమాండ్లు వస్తోన్న నేపథ్యంలో ఈమేరకు స్పందించింది.

## ఓటమి భయంతోనే హింసాత్మక ఘటనలు

(మొదటిపేజీ తరువాయి)

ఉందని సాక్షిలో తప్పుడు ప్రచారం మొదలుపెట్టారని విమర్శించారు. ఇప్పటికే వైకాపా నేతలు చాలా మంది అజ్ఞాతంలోకి వెళ్లారని ఆరోపించారు. పోలింగ్ బూత్‌లో పిన్నెల్లి చేసిన విధ్వంసం గురించి ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసిందన్నారు. తెదేపాకు మెజారిటీ వస్తోందని గ్రహించే ఏజెంట్లపై దాడి చేశారని విమర్శించారు. ఆ సమయంలో పట్టుకోవాల్సిన పోలీసులు.. దగ్గరుండి ఎమ్మెల్యేను కారెక్కించి పంపించారని తెలిపారు. సజ్జలకు ఈ విషయంపై మాట్లాడే ధైర్యం లేకపోయినా.. ఇంకా 144 స్థానాల్లో గెలుస్తామని ఎలా అంటున్నారని ప్రశ్నించారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లుగా కూర్చునేందుకు కూడా వైకాపా నేతలు సిద్ధంగా లేరని చెప్పారు. 'ఏ పోలీసులైతే మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సలాం కొట్టారో ఆ పోలీసులే పిన్నెల్లిని బాదటానికి సిద్ధంగా ఉన్నారు. అన్నదమ్ములిద్దరూ పరార్ కాగానే మాచర్ల ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారు. బొత్స ఏం చెబుతాడో ప్రజలకు అర్థం కాదు.. ఓడిపోతామన్న వాస్తవం ఆయన గ్రహించడం లేదు' అని వర్ల పేర్కొన్నారు.

## చైనా ఆక్రమణలపై మౌనమెందుకు?

(మొదటిపేజీ తరువాయి)

గుప్పించారు. నాటి భారత ప్రభుత్వం పాకిస్థాన్‌తో పోరాడి బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టింది. భారత్ భూభాగాలను చైనా ఆక్రమించింది. ఇక్కడ రోడ్లు, ఇళ్ల నిర్మాణాలను చేపట్టింది. అయినా.. ప్రధాని నరేంద్ర మోదీ మౌనంగా ఉన్నారు. ఇప్పుడు మీ 56 అంగుళాల ఛాతీ ఎక్కడ ఉందని ఖర్గే ప్రశ్నించారు. 2023లో హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వరదలు వచ్చిన సందర్భాన్ని గుర్తు చేస్తూ.. మోదీ సర్కార్‌పై ఖర్గే విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. వరదలతో హిమాచల్ అతలాకుతలమైంది. నాడు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్ల సాయం కోరినా కేంద్రం స్పందించకపోవడం బాధాకరం. రాజ్యాంగం, దేశ ప్రజలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా శ్రమిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ప్రభుత్వంలో ఉన్న 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తాం అని హామీ ఇచ్చారు.

## హైదరాబాద్‌ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సమయం జూన్ రెండో తేదీతో ముగుస్తుంది. అందుకే హైదరాబాద్‌ను మరో పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా చేయాలన్న డిమాండ్ ఏపీ వర్గాల నుంచి వస్తోంది .తాజాగా వీవీ లక్ష్మీనారాయణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్-5ను ప్రస్తావిస్తూ ఆసక్తికర ట్వీట్ చేశారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ, ఆంధప్రదేశ్ రాష్ట్రాలకు కనీసం పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలని సెక్షన్-5 చెబుతోందని వెల్లడించారు. కానీ ఏపీ ఇంతవరకు రాజధానిని ఏర్పాటు చేసుకోనందున, మరో పదేళ్ల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా పొడిగించాలని కోరారు. ఆ మేరకు భారత రాష్ట్రపతి ప్రత్యేకమైన ఆర్డినెన్స్ జారీ చేయాలని వీవీ లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో ఏపీలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడింది. ఉమ్మడి రాజధాని హైదరాబాద్ నుంచి వచ్చేసి ఏపీలో అమరావతి రాజధానిని ఏర్పాటు చేశారు. మాస్టర్ ప్లాన్ రెడీ చేసుకుని నిర్మాణాలు ప్రారంభించారు. ట్రాన్సిట్ భవనాలు నిర్మించుకున్నారు. ప్రస్తుతం పాలన అంతా అమరావతి గానే సాగుతోంది. కేంద్ర ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం ఇప్పటికీ అమరావతి రాజధాని. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలపడంతో అమరావతి రాజధాని అంశం అగమ్యగోచరంగా మారింది. చట్టపరమైన సమస్యలతో మూడు రాజధానులు వైసీపీ ఏర్పాటు చేయలేకపోయింది. కనీసం అమరావతిని రాజధానిగా గుర్తించడానికి కూడా సిద్ధపడటం లేదు. దీంతో గందరగోళంగా మారింది. ఈ క్రమంలో కొద్ది రోజుల కిందట వైసీపీ నేతలే ఉమ్మడి రాజధానిని పొడిగించాలన్న డిమాండ్ వినిపించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ డిమాండ్ వినిపించారు. తర్వాత సైలెంట్ అయిపోయారు. ఇప్పుడు జేడీ లక్ష్మీనారాయణ మాత్రమే ఈ డిమాండ్ వినపిస్తున్నారు. నిజానికి ఉమ్మడి రాజధాని అన్న పేరే కానీ ఏపీ వ్యవహారాలు ఏమీ హైదరాబాద్ నుంచి జరగడం లేదు. ఆ ప్రివిలేజ్ ఎప్పుడూ ఏపీ వాడుకోలేదు. కొన్ని భవనాలు తప్ప ఏపీ ప్రభుత్వ ఆధీనంలో లేవు.

## పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

(మొదటిపేజీ తరువాయి)

ఒకటో నెంబర్ ప్రధాన హెచ్చరిక జారీ చేసింది విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం. తీవ్ర వాయుగుండం ప్రస్తుతం ఉత్తర ఈశాన్య దిశగా కదులుతూ ఉందని తెలిపింది. పశ్చిమ మధ్య తూర్పు మధ్య బంగాళాఖాతంలో మేఘాలు దట్టంగా కమ్ముకున్నాయని.. వాటి ప్రభావంతో కోస్తాలోను వాతావరణం చల్లబడిందని వెల్లడించింది. రాయలసీమలో కొన్ని ప్రాంతాలు మేఘవృతమై ఉన్నాయని తెలిపింది. రెండు రోజుల్లో ఏపీలో తేలికపాటి వర్షాలు.. ఒకటి రెండు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కోస్తా తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీస్తున్నాయని.. మత్స్యకారులు వేటకి వెళ్లొద్దని అధికారులు సూచించారు. గంగవరం, కాకినాడ పోర్టుల్లో మూడు, రెండు ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు వివరించారు. తీవ్ర వాయుగుండం ప్రభావంతో కాకినాడ జిల్లా ఉప్పాడలో తీరం అల్లకల్లోలంగా మారింది. ఉదయం నుంచి సముద్రుడు ఉగ్రరూపం చూపిస్తున్నాడు. సుబ్బంపేట నుంచి ఎస్పీజీఎల్ వరకు అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. రాకాసి అలలు ప్రభావంతో బీచ్ రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కెరటాలు వాహనదారులపైకి దూసుకవస్తున్నాయి. ఒక్కసారిడి నీటిమట్టం పెరిగి, సముద్రం ముందుకు రావడంతో మత్స్యకారులు భయాందోళనలో ఉన్నారు. సెల్ఫీల మోజులో సముద్రపు అలలతో యువత చెలగాటమాడుతున్నారని.. ఇది చాలా డేంజర్ అని అధికారులు చెబుతున్నారు.

## పిన్నెల్లి రామకృష్ణ అజ్ఞాతం!

(మొదటిపేజీ తరువాయి)

పారిపోలేదంటూ ప్రగల్భాలు పలికిన పిన్నెల్లి ప్రస్తుతం ఎక్కడ కనిపించకపోవటంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చినా పిన్నెల్లి బయటకు రాకపోవడంపై ఎన్నో అనుమానాలు కలుగుతున్నాయి. ఎన్నికల సమయంలో అతడి అరాచకాలు బయటకు వస్తుండటంతోనే భయపడి ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీసీ 307 కింద పిన్నెల్లిపై హత్యాయత్నం కేసు నమోదుకావడంతో.. ఈ కేసులు అరెస్ట్ అయ్యే అవకాశం ఉందన్న అనుమానంతోనే ఆయన బయటకు రాకపోయిఉండొచ్చనే చర్చ నడుస్తోంది. పాల్వాయి గేట్ గ్రామంలోని పోలింగ్ బూత్‌లో టీడీపీ ఏజెంట్‌గా ఉన్న నంబూరు శేషగిరిరావుపై పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరులు దాడిచేసిన ఘటనపై రెంటచింతట పోలీసులు హత్యాయత్నం కేసు నమోదుచేశారు. పిన్నెల్లి ప్రోద్బలంతోనే తనపై చంపేందుకు ప్రయత్నించారని శేషగిరిరావు పోలీసులకు 161 స్టేట్‌మెంట్ ఇచ్చారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ముందస్తు బెయిల్ ఇస్తూ హైకోర్టు పలు ఆంక్షలు విధించింది. మాచర్ల వెళ్లొద్దని, నరసరావుపేటలోనే ఉండాలని ఆదేశించింది. కోర్టు స్పష్టంగా చెప్పినప్పటికీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అజ్ఞాతంలోనే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం వరకు నరసరావుపేటలో ఆయన కనిపించలేదు. హత్యాయత్నం కేసు పెడుతున్నారని ముందే తెలుసుకుని పరారయ్యారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. మరోవైపు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దేశంలోనే ఉన్నారా.. విదేశాలకు వెళ్లిపోయారా అని పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

## ఓట్ల లెక్కింపుకు పటిష్ఠ భద్రత

(మొదటిపేజీ తరువాయి)

అంచెల భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తోంది. కేంద్ర బలగాలతోపాటు స్థానిక పోలీసులతో సెక్యూరిటీని పటిష్టం చేసింది. ఈవీఎంలు భద్రపరిచిన కేంద్రాల్లో కూడా సీసీటీవీ, కేంద్ర బలగాలతో నిఘా ఏర్పాటు చేసింది. ఇప్పటికే కొన్ని కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను అధికారులు పరిశీలిస్తున్నారు. భద్రతా విషయంలో రాజీ ప్రసక్తే లేదని చెబుతున్నారు. సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాలతో పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు చేసినట్టు పేర్కొన్నారు. కౌంటింగ్‌కు హాజరయ్యే సిబ్బందికి, అధికారులకు, కౌంటింగ్ ఏజెంట్లకు, నియోజకవర్గ అభ్యర్థులకు టిఫెన్, మంచినీళ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. అభ్యర్థులు తీసుకొచ్చే సెల్‌ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రిక్ గాడ్జెట్లు భద్ర పరిచేందుకు ప్రతి కౌంటింగ్ కేంద్రంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయనున్నారు. ఈసారి భారీగా పోస్టల్ బ్యాలెట్‌లు వచ్చినందున వాటిని లెక్కించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అధికారులు ఇచ్చిన పాస్‌లు, గుర్తింపు కార్డులు ఉన్న ఏజెంట్లను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి రాణిస్తారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. వచ్చిన వారి కార్లు, ఇతర వాహనాలు పార్క్ చేసేందుకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. 18 ఏళ్ల పైబడిన వాళ్లనే కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించుకోవాలని పార్టీలకు అధికారులు సూచిస్తున్నారు. ఎన్ని కౌంటింగ్ కేంద్రాలు ఉంటే అంత మంది ఏజెంట్లను సిద్ధం చేయాలి. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ పక్రియ ప్రారంభమవుతుందని... ఆలోపు అంటే ఆరు గంటలకే ఏజెంట్లు అభ్యర్థులు వచ్చి అధికారిక పక్రియపూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు. ఎన్నికల లెక్కింపు తర్వాత కూడా అభ్యర్థులు, పార్టీలు, ఇతర ముఖ్య నాయకులు సంయమనంతో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే అమల్లో ఉన్న రూల్స్ పాటించాలని చెబుతున్నారు. లేకుంటే కేసుల్లో ఇరుక్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. విజయం సాధించిన అభ్యర్థులు ఎలాంటి హడావుడి చేయొద్దని విజయోత్సవాలకు ఛాన్స్ లేదని అంటున్నారు. కౌంటింగ్ సమయంలో ఆయా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని దాన్ని దృష్టిలో పెట్టుకొని జాగ్రత్త వహించాలని పార్టీలకు, లీడర్లకు అధికారులు సూచనలు చేస్తున్నారు. ర్యాలీలు, డీజేలు, బాణసంచా కలిస్తే చర్యలు తప్పవని అంటున్నారు.

## బెంగళూరు రేవ్ పార్టీ కేసు

(మొదటిపేజీ తరువాయి)

నోటీసుల్లో సీసీబీ స్పష్టంగా పేర్కొన్నది. కాగా.. రేవ్ పార్టీలో పట్టుబడిన 101 మంది బ్లడ్ శాంపిల్స్ పరీక్షలు చేయగా.. 86 మందికి రక్త నమూనాలలో డ్రగ్స్ ఆనవాళ్లు ఉన్నట్లు తేలిన సంగతి తెలిసిందే. ఇందులో 59 మంది పురుషులు, 27 మంది మహిళలు ఉన్నారు. పార్టీలో ఉన్న 30 మందిలో 27 మంది మహిళలు డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ కావడం గమనార్హం. డ్రగ్స్ తీసుకున్న వారందరికీ సీసీబీ పోలీసులు నోటీసులు పంపుతున్నారు. పాజిటివ్ వచ్చిన వారందరికీ విడతల వారీగా నోటీసులు ఇవ్వడం జరుగుతోంది. తొలి విడతలో 8 మందికి బెంగళూరు సీసీబీ నోటీసులు జారీ చేసింది. రేవ్ పార్టీలో పాల్గొన్న తెలుగు వారందరికీ పాజిటివ్ అని తేలింది. పాజిటివ్ వచ్చిన వారిలో నటి హేమతో పాటు ఆషీరాయ్, పార్టీ నిర్వహించిన వాసుతో పాటు పలువురు ఉన్నారు. అబ్బే.. తాను రేవ్ పార్టీలోకి పోలేదని హైదరాబాద్ ఫామ్‌హౌస్‌లోని ఓ వీడియో.. ఆ మరుసటి రోజు పచ్చడి చేస్తున్నట్లు మరో వీడియో రిలీజ్ చేసింది హేమ. హేమ ఫొటోను బెంగళూరు పోలీసులు రిలీజ్ చేయడం సీన్ మొత్తం రివర్సయ్యింది. కృష్ణవేణి పేరుతో నటి హేమ పార్టీకి హాజరైంది. పోలీసు రికార్డుల్లోనూ హేమ పేరు కృష్ణవేణిగా నమోదు చేయడం జరిగింది. అయితే.. హేమను బాధితురాలిగా పరిగణించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## రేపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

**హైదరాబాద్, మే 25 (ఆంధ్రపత్రిక):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసింది. కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న, బీజేపీ తరఫున ప్రేమేందర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి బరిలోకి దిగిన విషయం తెలిసిందే. మొత్తం 52 మంది పోటీలో ఉన్నారు. వీరిలో స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ కూడా విస్తృతంగా ప్రచారం చేశారు. శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రచారం ముగిసింది. 27వ తేదీ సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు 12 జిల్లాల పరిధిలోని 605 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగనుంది. మొత్తం 4,61,806 మంది పట్టభద్ర ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 287007 మంది, మహిళలు 174794 మంది కాగా ఇతరులు ఐదుగురు ఉన్నారు. మూడు పార్టీలు ఈ స్థానంలో పాగా వేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. తీన్మార్ మల్లన్నను గెలిపించేందుకు కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతోంది. వరంగల్-నల్లగొండ- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను గెలవడం కాంగ్రెస్‌కు ఎంత ఆవశ్యకమో.. బీఆర్ఎస్‌కు కూడా అంతే అవసరం. అసలు ఈ ఎన్నిక పల్లా రాజేశ్వరరెడ్డి రాజీనామాతో వచ్చింది కాబట్టి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం బీఆర్ఎస్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు గట్టిగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ తరఫున 12 జిల్లాల పరిధిలో పట్టభద్రుల సమావేశాలు నిర్వహించి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారం చేశారు. బీజేపీ తరఫున బరిలోకి దిగిన ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా ఏకంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలనే నినాదాన్ని రెండు పార్టీలు అందుకున్నాయి. కోచింగ్ సెంటర్ల నిర్వాహకుడిగా నిరుద్యోగులకు సుపరిచితుడైన పాలకూరి అశోక్ కుమార్, ఇటీవలే కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన బక్క జడ్సన్ ప్రచారం చేశారు. మొత్తానికి ఎవరి వ్యూహాలు వాళ్లకున్నాయి. పెద్దల సభలో పై చేయి సాధించాలని మూడు పార్టీలు పంతం మీదున్నాయి. మరి పట్టభద్రుల తీర్పు ఎటు అన్నది చర్చగా మారింది. ఇకపోతే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా 48 గంటలపాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. పోలింగ్ జరగనున్న ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో బంద్ కానున్నాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి మే 27 సోమవారం సాయంత్రం 6 గంటల వరకు వైన్స్ మూసివేయనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరగని ప్రాంతంలో మాత్రం మద్యం దుకాణాలు తీసి ఉంటాయి. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.కాగా మే 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి.

కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. మరోవైపు జూన్ 4వ తేదీన కూడా తెలంగాణలో మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఇదే రోజు ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

మే 27వ తేదీ మంగళవారం రోజున జరిగే పోలింగ్ కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 8గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 4గంటల వరకు కొనసాగనుంది. పోలింగ్ రోజు ఉదయం6 నుండి సాయంత్రం 8 వరకు144 సెక్షన్ అమలు ఉంటుంది. ఇక మూడు జిల్లాల్లో మొత్తం 605 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు ఎన్నికల అధికారులు.



# ఆంధ్రప్రదేశ్‌లోనే ఇదే మొదటిసారి

## సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్. రామారావు

**విజయవాడ, మే 25 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా వి.ఎ.ఎక్మో చికిత్స ద్వారా మాసివ్ హార్ట్ ఎటాక్‌కు గురైన యువ ఇన్ఫోసిస్ ఇంజినీర్‌ను కాపాడిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వైద్య బృందం ఇన్ఫోసిస్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న 35 సంవత్సరములు యువకుడు మంగళగిరిలోని ఒక గుడికి ఉదయం 9 గంటలకు దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ ఛాతి నొప్పిగా,బరువుగా అనిపించి, దానిని గ్యాస్ నొప్పిగా భావించి యాంటాసిడ్ మాత్ర తీసుకున్నాడు. నొప్పి తగ్గకపోగా మరింత పెరగగా మంగళగిరిలోని స్థానిక నర్సింగ్ హోమ్ కు వెళ్లగా వారు ఈసీజీ పరీక్షలు నిర్వహించి హార్ట్ ఎటాక్ వచ్చినట్లుగా నిర్ధారించి వెంటనే గుండె జబ్బులు వైద్యం అందించే హాస్పిటల్ కి వెళ్ళమని సూచించారు. గుంటూరులో ఉన్న ఫ్యామిలీ ఫిజిషియన్ దగ్గరికి వెళ్ళగా ఆయన కొన్ని పరీక్షలు చేసి తీవ్రమైన గుండెపోటుగా నిర్ధారించి ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ కు రిఫర్ చేయడం జరిగింది. మధ్యాహ్నం రెండు గంటలకు హాస్పిటల్ కి చేరుకున్న రోగిని వెంటనే ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్.రామారావు నేతృత్వంలోని గుండె వైద్య నిపుణుల బృందం పరీక్షలు నిర్వహించి గుండె పంపింగ్ తగ్గిపోవడం,కార్డియోజెనిక్ షాక్, పల్మనరి ఎడిమా వంటి క్లిష్టమైన పరిస్థితిలో ఉన్న రోగికి వెంటనే వెంటిలేటర్ అమర్చి క్యాథ్ ల్యాబ్ కు తరలించి ఇంట్రా అయోటిక్ బెలూన్ పంపు అమర్చి యాంజియోగ్రాం పరీక్ష నిర్వహించగా గుండెకు రక్తాన్ని అందించే ప్రధాన రక్తనాళం 100% రక్తపు గడ్డలతో పూడిపోయి ఉండటం గమనించి ఎమర్జెన్సీ యాంజియోప్లాస్టీ చికిత్స ద్వారా రక్తపు గడ్డలను తొలగించడం జరిగింది.గుండె అతివేగంగా కొట్టుకోవడం, రక్తపోటు తగ్గిపోవడం, మూత్రం కొద్దిగా మాత్రమే రావటం,వెంటిలేటర్ మీద కూడా ఆక్సిజన్ లెవెల్స్ సరిపోకపోవడం,గుండె పనితీరు చాలా బలహీనంగా ఉండటం వంటి లక్షణాలతో మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ లోనికి వెళ్లడంతో రోగి యొక్క సహాయకులకు ఇటువంటి పరిస్థితుల్లో ఆఖరి ప్రయత్నంగా "ఎక్మో" అనే లైఫ్ సైవింగ్ మెషీన్ ఉపయుక్తంగా ఉంటుందని వారికి సూచించగా వారి యొక్క అంగీకారంతో రోగికి ఎక్మో మెషీన్ కనెక్ట్ చేయడం జరిగింది.కార్డియోజనిక్ షాక్ నుంచి కోలుకున్న తరువాత ఐదు రోజులకు ఎక్మో మెషీన్ నుంచి బయటకు తీసుకు రావడం జరిగింది. లెఫ్ట్ మెయిన్ 100% మూసుకుపోయి కటాఫ్ అయిన స్థితిలో వచ్చిన రోగికి ఎమర్జెన్సీ యాంజియో ప్లాస్టి చికిత్స,ఇంట్రా అయోటిక్ బెలూన్ పంప్,ఎక్మో మెషీన్ సహాయంతో రోగిని ప్రాణహాని నుంచి కాపాడగలిగామని ఆంధ్రప్రదేశ్ లో ఇటువంటి వైద్య చికిత్స మొదటిసారిగా అస్టర్ రమేష్ హాస్పిటల్స్ లో నిర్వహించామని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్. రామారావు తెలియజేశారు.మాసివ్ హార్ట్ ఎటాక్ వలన గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గడంతో ఈ రోగికి ఊపిరితిత్తులలో నీరు చేరుకుని, మూత్ర పిండాలు పనితీరు మందగించడం వలన ఇదే పరిస్థితి ఇంకో 2 నుంచి 3 గంటలు కొనసాగితే ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళిపోయేవాడని అత్యాధునిక వి.ఎ.ఎక్మో పద్ధతి ద్వారా గుండె మరియు ఊపిరితిత్తుల మీద పూర్తిగా ఒత్తిడి తగ్గించి కృత్రిమంగా ప్రాణ వాయువును ఈ మెషీన్ ద్వారా శరీరానికి అందించడం వలన రోగి త్వరగా కోలుకున్నాడని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్.పి.ఎన్.ఎస్.హరిత తెలియచేసారు.సడెన్ హార్ట్ ఎటాక్ వలన సంభవించే దుష్ఫలితాలను అధిగమించడానికి ఎక్మో తరహా వైద్య విధానం ఎంతో మేలు చేస్తుందని డాక్టర్.హరిత తెలియచేసారు.35 సంవత్సరములు యువకుడు అత్యవసర పరిస్థి తుల్లో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ కు రాగా అత్యవసరంగా వైద్యం అందించి, అధునాతన వైద్య పరికరాలు అమర్చి ప్రాణాపాయం నుంచి కాపాడిన సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్.రామారావు, క్రిటికల్ కేర్ ఫిజిషియన్ డాక్టర్.శిల్పా చౌదరి, కార్డియో థొరాసిక్ సర్జన్లు డాక్టర్.జయరామ్ పాయ్, డాక్టర్.శివప్రసాద్,ఎక్మో స్పెషలిస్ట్ డాక్టర్.బికాస్ సాహులతో కూడిన సూపర్ స్పెషాలిటీ వైద్య బృందాన్ని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్.పోతినేని రమేష్ బాబు అభినందించారు

నిష్ణాతులైన వైద్య నిపుణులు, అధునాతన వైద్య పరికరాలు,జాయింట్ కమిషన్ ఇంటర్నేషనల్ వంటి అంతర్జాతీయ స్థాయి గుర్తింపుతో అవలంబిస్తున్న అత్యాధు నిక వైద్య విధానాల ఫలితమే ఆంధ్రప్రదేశ్ లోనే మొట్టమొద టిసారిగా ఇటువంటి క్లిష్టతరమైన వైద్యాన్ని విజయవంతంగా అందించగలిగామని డాక్టర్.రమేష్ బాబు తెలియజేశారు.ఈ పత్రికా సమావేశంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.మమత రాయపాటి, బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ డాక్టర్.కార్తీక్ చౌదరి పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయం

## వేసవి శిక్షణ శిబిరంతో చిన్నారుల్లో మానసిక ఉల్లాసం, మేధోవికాసం

– జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ, మే 25 (ఆంధ్రపత్రిక) :** చిన్నారుల్లో మానసిక ఉల్లాసం, మేధో వికాసానికి వేసవి శిక్షణ శిబిరాలు ఎంతో దోహదపడతాయని, స్వచ్ఛందంగా చిన్నారులకు వ్యాయామం, నృత్యం వంటివి నేర్పించడంతో పాటు ప్రతిభను పెంచేలా వివిధ అంశాల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు.స్థానిక న్యూ ఆర్‌టీసీ కాలనీ మదర్ థెరిస్సా మునిసిపల్ పార్కులో లయన్స్ క్లబ్ ఆఫ్ పేరాల అంకినీడు ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ముఖ్య అతిథిగా హాజరై వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ చిన్నారులకు ఆరోగ్యకరమైన వినోదాన్ని అందించడంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల వంటి జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు వేసవి శిక్షణ శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. వేసవి సెలవులు విద్యార్థులకు ఆటవిడుపు అయినప్పటికీ రోజులో కొంత సమయాన్ని వారికి నచ్చిన అంశాల్లో శిక్షణ పొందగలిగితే భవిష్యత్తులో మరింత రాణించేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పేరాల అంకినీడు ఆధ్వర్యంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా చిన్నారులకు స్వచ్ఛం



దంగా నెల రోజుల పాటు వ్యాయామం, క్రీడలు, పెయింటింగ్, నృత్యం, ధ్యానం, గీతాలాపన వంటి అంశాల్లో నైపుణ్యంగల శిక్షకులతో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. శిక్షణ ముగించుకున్న చిన్నారులకు కథల పుస్తకాలను ఉచితంగా అందజేయడం, నేర్చుకున్న అంశాల్లో పోటీలు నిర్వహించి చిన్నారులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందించడం ద్వారా వారిని మరింత ప్రోత్సహించినట్లవుతుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, కాలనీల అసోసియేషన్లు ముందు కొచ్చి మరిన్ని శిబిరాలను నిర్వహించి చిన్నారులను అన్ని రంగాల్లో పురోగతి సాధించేలా కృషిచేయాలని కోరారు. ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వాహకులు టి.సరోజ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు విద్య, విజ్ఞానం, శారీరక, మానసిక ఆరోగ్యం వంటి అంశాలను నిర్లక్ష్యంగా చేయకుండా ఉండేలా సెలవులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు కొంత సమయాన్ని శిక్షణ శిబిరంలో గడిపి నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో నెల రోజుల పాటు శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. శిబిరంలో దాదాపు 75 మంది పిల్లలకు పలు అంశాల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. దీంతోపాటు చిన్నారులకు దంతవైద్య చికిత్స శిబిరం నిర్వహించి దంత సమస్యలను గుర్తించడంతో పాటు ఉచితంగా పేస్టు, బ్రష్‌లు, మందులను అందించడం జరిగిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో శిబిరం సమన్వయకర్త డి.శ్రీనివాసన్, గ్రూప్ కంట్రోలర్ జి.సాయి తేజస్వి, యోగా టీచర్ పి.కమల, డ్యాన్స్ టీచర్ ఎ.శోభ, డ్రాయింగ్ టీచర్ ఎస్.రమ్య, స్టోరీ టీచర్లు ఎల్.శ్రీలత, బి.చంద్రకళ, దంత వైద్య నిపుణులు డా. అట్లూరి నాగేంద్రకుమార్, శిక్షణ పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యం, సామర్థ్యం ప్రతిబింబించేలా

# క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లు

### సాంకతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి





**విజయవాడ, మే 25 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యార్థుల నైపుణ్యం, సామర్థ్యంపై పరిశ్రమల విశ్వాసాన్ని ప్రతిబింబించేలా క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లు ఉన్నాయని సాంకతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. పాలిటెక్నిక్ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగం కల్పించటమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సాంకేతిక పాలిటెక్నిక్ లలో శనివారం జాబ్ ఎచీవర్స్ డే ను నిర్వహించారు. విజయవాడ పాలిటెక్నిక్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నాగరాణి మాట్లాడుతూ 2023–24 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారిలో 12,000 మంది విద్యార్థులు వివిధ ప్రముఖ సంస్థలలో క్యాంపస్ ప్లేస్ మెంట్లు సాధించారన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులు అంది వచ్చిన ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు పూర్తి చేయవచ్చని, అందుకు అయా సంస్థలే అవకాశాలు కల్పిస్తున్నాయని వివరించారు. సాంకేతిక విద్యా శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి విభాగం ఈ విషయంలో మెరుగైన పనితీరును ప్రదర్శించిందన్నారు. వివిధ సంస్థలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రణాళిక అమలు చేసామన్నారు. టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, థాట్‌వర్క్స్, మెఘా ఇంజనీరింగ్, జిఇ ఏరోస్పేస్, మోస్ చిప్, సుజ్లాన్, అమరరాజా, అర్సరల్ మిట్టల్ అండ్ నిప్పన్ స్టీల్, ఎఫ్‌ట్రానిక్స్, మేధా సర్వో, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, షాపూర్జీ పల్లంజీ, అల్ఫాజ్ లఫల్స్కీ, ట్రావల్‌కి, ట్రావల్ ప్రాజెక్ట్, రాయల్ ఎన్‌ఫీల్డ్, వీల్స్ ఇండియా, స్మార్ట్‌డివి టెక్నాలజీస్, నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్, హెచ్‌ఎల్ మాండో ఆనంద్ ఇండియా వంటి ప్రధాన సంస్థలలో ఉపాధి చూపామని నాగరాణి స్పష్టంచేసారు. క్యాంపస్ ప్లేస్ మెంట్ ల ద్వారా నియామకమైన విద్యార్థుల జీత భత్యాలు కూడా గణనీయంగా ఉన్నాయని, అనేక మంది విద్యార్థులు 8 లక్షల వార్షిక వేతనం ఆఫర్‌లను అందుకున్నారని, సగటు జీతం ప్యాకేజీ కూడా 3 లక్షలు ఉందని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు అద్భుతమైన ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడానికి సాంకతిక విద్యా శాఖ కట్టుబడి ఉందన్నారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్ డిమాండ్‌లను తీర్చేలా వారిని సన్నద్ధం చేస్తున్నామని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంకతిక విద్యా శాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఎంఎవి రామకృష్ణ, లోకేష్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ వెంకట్రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయసారధి, కళాశాల టిపిఓ డాక్టర్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కాకినాడ ఆంధ్రా పాలిటెక్నిక్ లో జరిగిన కార్యక్రమంలో సాంకతిక విద్య, శిక్షణా మండలి కార్యదర్శి రమణబాబు పాల్గొన్నారు.

## మాస్ కా దాస్ విశ్వక్ సేన్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్

# "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" ట్రైలర్ విడుదల



కథలు, పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ సినిమా సినిమాకి తన స్థాయిని పెంచుకుంటూ వెళ్తున్న మాస్ కా దాస్ విశ్వక్ సేన్.. "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" అనే మరో వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. నేహా శెట్టి కథానాయికగా నటి స్తున్న ఈ సినిమాలో ప్రముఖ నటి అంజలి కీలక పాత్ర లో కనువిందు చేయనున్నారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు నిర్మాతలు. "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" సినిమా ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం మే 25 తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని దేవి 70 ఎంఎం థియేటర్‌లో జరిగింది. అభిమానుల కేరింతల నడుమ చిత్ర బృందం ట్రైలర్ ను విడుదల చేసింది."గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ఘన విజయం సాధించడమే కాకుండా, తన కెరీర్ లో ఉత్తమ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని.. సినిమా పట్ల తనకున్న నమ్మకాన్ని అభిమానులతో పంచుకున్నారు విశ్వక్ సేన్. ఆయన మాటలను నిజం చేసేలా ట్రైలర్ అద్భుతంగా రూపొందించబడింది."లంకల రత్న" అనే శక్తివంతమైన పాత్రలో విశ్వక్ సేన్ కనిపిస్తున్నారు. ఆ పాత్రలో ఆయన ఒదిగిపోయిన తీరు అమోఘం. తనదైన ఆహార్యం, అభినయంతో పాత్రకు నిండుదనం తీసుకొచ్చారు. "లంకల రత్న" పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదిం చుకుంటుంది అనడంలో సందేహం లేదు. సామాన్యుడి నుండి అసామాన్యుడిగా ఎదిగిన ఆ పాత్ర ప్రయా ణం ఎలా ఉండబోతుందో చూపించిన తీరు.. సినిమా పట్ల ఆసక్తిని రెట్టింపు చేస్తోంది.ఆకట్టుకునే పోరాట సన్నివేశాలు, బలమైన భావోద్వేగాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మనుషులను మూడు వర్గాలుగా వివరించే పాత్రతో ట్రైలర్ ప్రారంభమైతే, కథానాయకుడు వారిని "మగ", "ఆడ" మరియు "రాజకీయ నాయకులు"గా వర్గీకరించడంతో ముగుస్తుంది. అలాగే, లంకల రత్న పలికే సంభాషణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దర్శకుడు కృష్ణ చైతన్య ప్రతిభ ట్రైలర్ లో అడుగడుగునా కనిపించింది.సాంకేతికంగా ఈ సినిమా ఉన్నతంగా ఉండబోతుందని ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ అనిత్ మదాడి కెమెరా పనితనం కట్టి పడేసింది. అలాగే ప్రముఖ సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా కూడా తనదైన నేపథ్య సంగీతంతో ఆకట్టుకున్నారు.కథానాయిక పాత్రలో నేహా శెట్టి ఎంతో ఆకర్షణీయంగా, అందంగా కనిపిస్తున్నారు. అంజలి పాత్ర కూడా ఆకట్టుకుంటోంది. ఆమె పాత్రకు లంకాల రత్నతో ఉన్న అనుబంధం ప్రత్యేకంగా కనిపిస్తుంది.శ్రీకర స్టూడియోస్ సమర్పణలో రూపొందుతోన్న ఈ చిత్రానికి వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు."గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం మే 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.



# విజయవాడను ముంచెత్తిన భారీ వర్షం

### జలమయమైన నగర రహదారులు

**విజయవాడ, మే 25 (ఆంధ్రపత్రిక) :** విజయవాడలో పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం నుంచి వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయమై.. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బెంజి సర్కిల్, మొఘల్రాజపురం, ఏలూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోకి వరద చేరింది.మరోవైపు అనంతపురం జిల్లా ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. బూదగవి చెరువు అలుగు పారుతోంది. విడపనకల్లు మండలంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూలాయి. దీంతో 19 గ్రామాలకు రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పెంచులపాడు–పొలికి, పాల్తూరు–గోవిందవాడ గ్రామాల మధ్య వాహన రాకపోకలు నిలిచిపోయాయి. పొలాల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో కాకినాడ జిల్లావ్యాప్తంగా పలుచోట్ల శుక్రవారం భారీ వర్షం పడిరది. ఈదురుగాలులతోపాటు కుండపోతగా వాన కురిసింది. కాకినాడ నగరంలో ఏకధాటిగా మూడు గంటలపాటు వర్షం కుంభవృష్టిగా కురిసింది. దీంతో ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి 8.30 వరకు ఏకంగా 10.3 సెంటీవిరీటర్ల వర్షపాతం నమోద్కెంది. భారీ వర్షానికి ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. ఈదురుగాలులకు పలుచోట్ల విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. వాయుగుండం ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఈనేపథ్యంలో ఈనెల 27వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకువెళ్లొద్దని హెచ్చరికలు జారీ అయ్యాయి. శనివారం పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అనకాపల్లి జిల్లాల్లోని 35 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశముందని చెప్పారు.





ఆంధ్రపత్రిక ఫోటోలు : సి.హెచ్.విజయభాస్కర్

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com